మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 27 జూలై 2024 పేజీలు 8

# మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్ (మూసా పేట):** మూసాపేట మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మూసాపేట మండలంలో పర్యటించారు. మండల మహిళా సమాఖ్య భవనం లో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్ పై చర్చించారు.మహిళా శక్తి కార్యక్రమం ద్వారా బ్యాంక్ ,స్త్రీ నిధి ద్వారా రుణం అందచేసి మహిళా క్యాంటీన్‌ను త్వరగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళా శక్తి క్యాంటీన్‌లో అవసరమైన సామాగ్రి కొనుగోలుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్‌వెంట డి.ఆర్.డి.ఓ నర్సింహులు, డి.పి.ఎం.నాగ మల్లిక, ఏ.పి.ఎం. వెంకటా చారి తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా



- **నాగర్‌కర్నూల్ టు శ్రీరంగాపురం గోదాంకు పీడీఎస్ రైస్ సరఫరా**
- **స్టేట్ పోల్ బియ్యం అక్రమ రవాణా**

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రేషన్ బియ్యం మాఫియా రెచ్చిపోతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎఫ్‌సీఐకి బియ్యం ఇవ్వాలని ప్రభుత్వ ధాన్యం తీసుకున్న రైస్ మిల్లులకు ఆదేశాలు ఇచ్చింది. ఎఫ్‌సీఐలో ధాన్యం నాణ్యత ప్రమాణాలు నిబంధనలు ఎక్కువగా ఉండడంతో ఎఫ్‌సీఐకి వనపర్తి జిల్లాలో పెద్దగా బియ్యంను ఇచ్చిన దాఖలాలు లేవు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 2021-22 , 2022-23 రబీ, ఖరీఫ్ ధాన్యానికి సంబంధించిన బియ్యాన్ని స్టేట్ పోల్ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడంతో ఒక్కసారిగా రేషన్ మాఫియాకు రెక్కలొచ్చాయి. బహిరంగ మార్కెట్లో కిలో కు రూ.10 నుంచి రూ.15 వరకు లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని కొందరు దళారులు రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యాన్ని దొడ్డిదారిన ఇతర రాష్ట్రాలకు అమ్మి కోట్ల రూపాయలు వెనకేసుకున్న రైస్‌మిల్లర్లు ఇటీవల ప్రభుత్వం సీఎంఆర్ ను సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌కు ఇవ్వాలని సూచించడంతో రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తు నాణ్యత లేని బియ్యాన్ని గోదాములకు అప్పగిస్తున్నారు. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా నుండి పెద్ద ఎత్తున వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపురం సివిల్ సప్లయ్ గోదాముకు పెద్ద ఎత్తున రేషన్ బియ్యం సరఫరా అవుతున్నట్లు తెలుస్తుంది. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన రెండు డీసీఎంలలో ఒక ఏసీకే పీడీఎస్ రైస్‌ను తీసుకువచ్చి పెబ్బేరు సమీపంలోని ఓ రైస్ మిల్లు పేరున దించారు. ఆ రైస్ మిల్లు పేరున వచ్చిన బియ్యం బస్తాలకు స్టిక్కర్లు లేకపోయినా అధికారులు ఈ బియ్యాన్ని పాస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వ కోటాను సివిల్ సప్లయ్ శాఖకు ఇచ్చి చేతులు దులుపుకునేందుకు కొందరు రైస్ మిల్లర్లు అడ్డదారులన్నీ వెతుకుతున్నారు. సివిల్ సప్లయ్ శాఖలో పని చేసే కొందరు అధికారుల అండదండలతో వందల కొద్ది ఏసీకేల రైస్‌ను దొడ్డిదారిన పాస్ చేయించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. శ్రీరంగాపురంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి వచ్చిన పీడీఎస్ రైస్ డీసీఎంల గురించి టీపీ సాయిబాబాను వివరణ కోరగా సాయంత్రం బియ్యాన్ని గోదాంలో దించమని ఇంకా టెస్టు చేయలేదని , కెమికల్ టెస్టు చేసి పీడీఎస్ రైసా కాదా అనే విషయాన్ని వెల్లడిస్తామన్నారు. పెబ్బేరు సమీపంలో ఉన్న రైస్ మిల్లు మూతపడి కొన్ని నెలలైంది. సంబంధిత రైస్ మిల్లు సమీపంలో ఎలాంటి వడ్లు వర్కింగ్ చేసిన పొట్టు గానీ, కరెంటు బిల్లు లో తేడాలు ఉన్నాయి. గోదాంకు వచ్చిన డీసీఎంలను ఇతర సీసీ ఫుటేజీల ఆధారంగా విచారణ చేస్తే డీసీఎంలు ఏ మిల్లు నుంచి వచ్చాయో పూర్తి వివరాలు తెలిసిపోనున్నాయి.

## కోయిల్‌సాగర్ కాలువలకు
# సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి శుక్రవారం నాడు ఆయకట్టు రైతులకు ఖరీఫ్ పంటకు కుడి, ఎడమ కాలువల ద్వారా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి.లు కుడి.ఎడమ. కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నిర్మించి 60 ఏళ్ళు గడుస్తున్న చెక్కుచెదరలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఏడాదికే పగుళ్లు వచ్చి, కుంగిపోయిందన్నారు. కాళేశ్వరం పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల ప్రజా సంపద కొల్లగొట్టిందన్నారు. ఈ సందర్భంగా నీటిని విడుదల చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికిన కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మరియు కాంగ్రెస్ నాయకులు టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి. దేవరకద్ర మండల పార్టీ అధ్యక్షులు అంజలి రెడ్డి.మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

**ధరూర్ మేజర్‌న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన కురుస్తున్న వర్షాలతో వారం రోజులుగా వరద ఉధృతి రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టుకు. ఎగువ నుంచి 2,49,000 క్యూసెక్కుల నీరు వస్తుందని అధికారులు తెలిపారు. దిగువనున్న శ్రీశైలం ప్రాజెక్టుకు 36 గేట్లు తెరిచి 2,29,929 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకానికి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 20,854 క్యూసెక్కుల నీటిని, భీమా లిఫ్ట్ 1కు 1300 , భీమా లిఫ్ట్ 2కు 750 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 37 కుడి కాలువ ద్వారా 437 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6,805 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు ప్రాజెక్టు నుంచి 2,54,127 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# బాస్ చెప్పిండు వెంచర్ వార్త రాయొద్దు..!

- **విలేఖరికి ఆర్డర్ వేసిన అధికార పార్టీ నేత అనుచరుడు....!**
- **ఆ నేత కనుసన్నల్లోనే వెలుస్తున్న అక్రమ వెంచర్లు...!**
- **అతని తీరు పట్ల సార్వత్ర విమర్శలు**





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 746/ఈ/1 లో ఓ కౌన్సిలర్ భర్త, బీఆర్ఎస్ నేత నాలుగు ఎకరాల్లో ఏర్పాటు చేసిన వెంచర్ అక్రమ వెంచర్ అని తెలిసి గత రెండు నెల క్రితం మున్సిపల్ కమిషనర్ ఆక్రిత్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్, సిబ్బందితో కలిసి డోజర్ సహాయంతో వెంచర్ లో ఉన్న ప్లాట్ల రాళ్లను తొలగించారు. అక్రమ వెంచర్లకు అలవాటుపడ్డ బిఆర్ఎస్ నేత యదేచ్ఛగా తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతారు, ఈ వెంచర్ పై అధికారుల ఆదేశాలు బేఖాతార్ అనే వార్తా కథనం ఈనెల 23న సూర్య దినపత్రికలో రావడంతో బాస్ చెప్పిండు వార్త రాయొద్దు, ఇంతటితో వదిలేయండి అని అధికార పార్టీ నేత అనుచరుడు విలేకరికి సుతి మెత్తగా ఆర్డర్ వేశారు, ఆ నేత అక్రమ వెంచర్లపై ఫిర్యాదు చేయిస్తూనే, ఆ అక్రమ వెంచర్లను ప్రోత్సహించడం పట్ల ఫిర్యాదుదారులు అసహన వ్యక్తం చేస్తున్నారు, ఈ వెంచర్ లో ప్లాట్ల రాళ్ల పాత దానికి భారీ మొత్తంలో ఆ నేత ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి, ఓ డాక్యుమెంట్ రైటర్ ఈ అక్రమ వెంచర్లకు తెరవెనుక ఉంటూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి, ఆ నేత కనుసన్నల్లోనే అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయని, ఆయన తీరు పట్ల సార్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు, అధికార పార్టీకి, ఎమ్మెల్యేకు మచ్చ తెచ్చేలా ఆ నేత తీరు ఉండడం పట్ల రానున్న ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేల్కొని చక్క పెట్టుకోవాలని కోరుతున్నారు.

**అక్రమ వెంచర్లలో వెలసిన ప్లాట్ల రాళ్లను తొలగిస్తాం..**



746/ఈ/1 వెంచర్‌లో ప్లాట్ల రాళ్ళ పాతిన విష యం తమ దృష్టికి వచ్చిం ది, పాతిన ప్లాట్ల రాళ్లను మళ్లీ తొలగిస్తాం, అక్రమ వెంచర్లలో తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతితే చర్యలు తప్పవు

**- మున్సిపల్ కమిషనర్ ఆక్రిత్ కుమార్**

# ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి..

**- అనిరుద్ రెడ్డి ఔదార్యం అభినందనీయం**

**- షూ పంపిణీలో సీఎం రేవంత్ రెడ్డి**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదువుతూ.. క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎన్నికల ముందు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సర్కారు బడులు, కళాశాలల్లోని 27 వేల మంది విద్యార్థులకు అందజేయనున్న షూ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, సర్కారు బడులు, కళాశాలలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల్లోని దాదాపు 27,000 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముందుకురావడం అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదువుకునే విద్యార్థులకు ఇదేవిధంగా సహాయసహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఆగస్టు 15 వరకు నియోజకవర్గంపరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు షూలు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డీఈవో రవీందర్, నాగర్ కర్నూల్ డీఈవో గోవిందరాజులు, జడ్చర్ల మండల ఎంఈఓ మంజుల దేవి, కమ్యూనిటీ మొబిలైజేషన్అధికారి బైకని బాలు యాదవ్, జడ్చర్ల మండలం నుండి షూ పంపిణీ కోసం ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
27 జూలై 2024

## విద్యార్థులకు ఆర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలి : అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన సాగించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం మండలంలోని గడిమున్కన్పల్లి గ్రామపంచాయతీ పరిధిలో మండల పరిషత్ యుపిఎస్ స్కూలు తనిఖీ చేశారు. విద్యార్థుల పాఠాలు బోధించే ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించాలని తెలిపారు. అలాగే తరగతి గదులు హాజరు రిజిస్టరు పరిశీలించారు. అనంతరం మధ్యలబీడు గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన హార్టికల్చర్ ప్లాంటేషన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వ ం వ ా బ వా బ్ నగర్,మేజర్ న్యూస్:** పట్టణం లోని వార్డు నెంబర్ 3లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని , ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు నైనా పెంచి సంరక్షణ చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం కాలనీవాసుల తో మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ రామాంజనేయులు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బస్వరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ వనజ , తిరుమల వెంకటేష్, రవిశంకర్, ఆజ్మత్ అలి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధియే మా లక్ష్యం : ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అభివృద్ధి యే మా లక్ష్యం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వీరన్న పేట, వార్డ్ నెంబర్ 14 లో సాధారణ నిధులు 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణం లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది అని , ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందిచేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం వీరన్న పేట లోని వార్డు లో పర్యటించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ అంజయ్య, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బస్వరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బండి మల్లేష్, రఘు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి : కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. జిల్లాలో టి.జి.ఐపాస్ ద్వారా 12 పరిశ్రమలకు వివిధ శాఖల ద్వారా మంజూరు చేయవలసిన అనుమతులు నిర్దేశిత గడువులోగా జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ఇద్దరికీ కార్లు,ముగ్గురికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ కు , ఇద్దరికి రెండు మినీ గూడ్స్ క్యారియర్స్ వాహనాలకు,షెడ్యూల్డ్ తెగల వారికి ఐదుగురికి కార్లు, ఆరుగురికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ కు , ఇద్దరికి మినీ గూడ్స్ క్యారియర్స్ వాహనాలకు పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ బాబు రావు, గనులు,భూగర్భ శాఖ సహాయ సంచాలకులు సంజయ్,ఎల్.డి.యం.భాస్కర్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రు నాయక్,కార్మిక శాఖ సహాయ కమిషనర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతికి మించి అక్రమ మైనింగ్ రవాణ నిలిపివేయాలి

### - బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అప్పాయిపల్లి శివారు వనపర్తి మండలం, జిల్లాలో అనుమతికి మించి రవాణా చేస్తున్న అక్రమ మైనింగ్ ను వెంటనే నిలిపివేయాలని శుక్రవారం బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ ఆధ్వర్యంలో మైనింగ్ ఏడీ కి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ మాట్లాడుతూ అప్పాయిపల్లి గ్రామం వనపర్తి మండలం , జిల్లాలో తాత్కాలిక అనుమతి పొంది సర్వే నెంబర్ 75/%ూ/1.75/జు1/1.0/0.0.133 (నూ%)బిలో ఉన్న క్వారీ నుండి 1500,000 ఎంటీ ల మైనింగ్ త్రవ్వ కానికి అనుమతి పొంది, దానికి బదులుగా ప్రతి రోజు సుమారు 10-15 సరైన అనుమతి పత్రాలు లేని భారి వాహనాల ద్వారా ఒక్కో వాహనం సుమారు 10 ట్రిప్పులు రైతుల పంటపొలాలు, గ్రామీణ ప్రజలు రైతుల సౌకర్యార్థం వేసిన గ్రామాల బీటీ రోడ్ల ద్వారా భారీ వాహనాల రాకపోకలతో ప్రజలు రవాణా విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,ఈ వ్యవహార శైలిపై సంబంధిత ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ విషయంపై చర్యలు తీసుకొని సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చెయ్యాలని, ప్రభుత్వ అనుమతి ప్రకారం ఎంత ఎంత మేర మైనింగ్ జరగాల్సి ఉందో అనుమతులకు మించి ఎంత శాతం మైనింగ్ చేశారో చట్టపరంగా విచారణ చేసి అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్న యాజమాన్యంపై ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ (అడ్డాకుల):** మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయుటకు ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా బ్యాంక్ రుణం అందచేసి వివిధ కార్యక్రమాలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం అడ్డాకుల మండలంలో మండల మహిళాసమాఖ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక జీవనోపాదుల కార్యక్రమాల తో పాటు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాలు పంచుకోవాలని అన్నారు.మహిళా శక్తి ద్వారా చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులుగా మహిళా సంఘాల మహిళలను నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి నట్లు తెలిపారు.మహిళలు గ్రామం లో పారిశుధ్య,పరిశుభ్రత కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకోవాలని ,పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత,,బడి ఈడు పిల్లలు,బడి మాని వేసిన వారు ఉంటే వారిని పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల కు బ్యాంక్ లింకేజి,స్త్రీ నిధి ద్వారా అంద చేసిన రుణాల రికవరీ, మహిళా సంఘాల పని తీరు బాగుందని కలెక్టర్ వారిని అభినందించారు. మహిళలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కూడా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి.అర్.డి.ఓ నర్సింహులు, ఎం.పి.డి.ఓ శ్రీనివాసులు, తహశీల్దార్ మదన్ మోహన్ గౌడ్,ఎం.పి.ఓ విజయ్ కుమార్ డి.పి.ఎం.లు నాగ మల్లిక, హమీద్, ఏ.పి.ఎం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్వ మండల కేంద్రంలో బిజెపి కార్యవర్గ సమావేశం



**నర్వ మేజర్ న్యూస్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణమ్మ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ ఆదేశాలమేరకు నర్వ మండల కేంద్రం లో జరిగే బీజేపీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో నర్వ మండల బీజేపీ నాయకుల సమావేశం లో నర్వ మండలం లో వివిధ గ్రామాలలో గల కొన్ని సమస్యల పై తీర్మానాలు చేయడం జరిగిందని బంగ్లా లక్ష్మం కాంత్ రెడ్డి తెలిపారు. సమస్యలు.. బిటి రోడ్లు.... 1. నర్వ నుండి జకన్నపల్లి మీద నుండి సీపురం వరకు. 2. నర్వ నుండి లక్కర్ దొడ్డీ , కొత్తపల్లి , పెద్ద కడుమూర్ వరకు. 3. నాగిరెడ్డి పల్లి నుండి ఉంధ్యాల వరకు. 4. నర్వ నుండి రాజుపల్లి వరకు. 5. నర్వ నుండి వడ్డేమన్ వరకు డబుల్ రోడ్డు. 6. యంకి నుండి బెక్కర్ పల్లి వరకు. 7. నాగిరెడ్డి పల్లి నుండి బెక్కర్ పల్లి వరకు. 8. ఉందేకోడ్ నుండి రాంపూర్ వరకు. 9. ఉందేకోడ్ నుండి చిత్తనూర్ గేట్ వరకు. 10. జంగం రెడ్డి పల్లి నుండి మెట్టమ్మ గుడి వరకు. వ్యవసాయం..1. బెక్కర్ పల్లి లిఫ్ట్ 2. నాగిరెడ్డి పల్లి లిఫ్ట్ 3. చంద్ర ఘడ్ లిఫ్ట్ 4. కొండదొడ్డి లిఫ్ట్ 5. పాతర్ చెడ్ నుండి జంగం రెడ్డి పల్లి లిఫ్ట్ 6. యమునోని పల్లి పల్లి వాగు శాశ్వత పరిష్కారం. విద్య....1.పాతర్ చేడ్ హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం. 2.మండలం లోని చాల పాఠశాలలకు బోధనా సిబ్బంది కొరత ఉన్నది 3.ఉదయం మరియు సాయంత్రం పాఠశాలల సమయాలకు %=ఙ% బస్సులు నడపాలి. 4.నర్వ మండల కేంద్రానికి జూనియర్ కళాశాల. వైద్యం: 1. నర్వ మండల కేంద్రం లో 50 పడకల ఆసుపత్రి కావాలి. మరియు ఇంకా అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు. యాంకీ, నాగిరెడ్డి పల్లి .మరియు రాంపూర్, గ్రామాలకు గ్రామ పంచాయతీ భవనాలు కావాలి. పై సమస్యల మీద మండల కేంద్రం లో జరిగిన కార్యవర్గ సమావేశం లో తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి , బీజేపీ మండల నాయకులు లక్ష్మారెడ్డి గారు , నర్వ మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్ రావు , ఉందేకోడ్ మాజీ సర్పంచ్ జగన్నాథం , వెంకట్ రెడ్డి , బ్రహ్మానంద రెడ్డి , అజిత్ సింహ రెడ్డి , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రాంపూర్ నరసింహ , వెంకటేష్ , గుండారెడ్డి , రత్నాకర్ రెడ్డి , రాజశేఖర్ రెడ్డి , విజయ్ రామ్ , బాలస్వామి , సంజీవ్ , కొట్టం శ్రీనివాస్ రెడ్డి , యాదవ రెడ్డి , రమేష్ , వెంకటేష్ , ఆంజనేయులు , మీసాల అశోక్ గౌడ్ , దేవేందర్ , నరేష్ , హసన్ , రాంరెడ్డి , నరేందర్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట పైకి ఘాట్ రోడ్డు కై స్థల పరిశీలన

### - చెక్ డ్యాం నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు - శ్రీ కురుమన్న ఆశీస్సులతో అభివృద్ధి చేస్తా - ఎమ్మెల్యే జీఎంఆర్





**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్ర సమీపంలోని ఊక చెట్టు వాగు లో చేపట్టిన చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల ప్రజలు అవస్థలు పడుతారని తెలిసి గత ప్రభుత్వంలో ధనార్జన ధ్యేయంగా చెక్ డ్యాం నిర్మాణం చేపట్టడం దారుణమని ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం ఆర్ అండ్ బి ఈ ఎన్.సి మోహన్ నాయక్ తో కలిసి చెక్ డ్యామ్ ను పరిశీలించారు.చెక్ డ్యామ్ నిర్మాణం వల్ల పక్కనే ఉన్న స్మశానం వాటిక నీటిలో మునిగిపోతున్నాయని తద్వారా త్రాగునీరు కలుషితమై పలు రోగాల పడుతున్నారన్న విషయాన్ని పలు సందర్భాలలో ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.చెక్ డ్యామ్ సమస్యను శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు ఆర్ అండ్ బి ఈ ఎన్ సి అధికారుల దృష్టికి తీసుకురావడంతో ఆర్ అండ్ బి అధికారుల కు చెక్ డ్యాం సమస్యను వివరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపినట్లు ఆయన తెలిపారు.అక్కడి నుంచి నేరుగా శ్రీ కురుమూర్తి స్వామి గుట్ట పైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికై రెండు చోట్ల స్థల పరిశీలన ఆర్ అండ్ బి ఈ ఎన్ సి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ రెండు ఘాట్ రోడ్డులను వాహనాలు పైకి ఎక్కే దారి మరొకటి వాహనాలు క్రిందికి దిగేదారి కి స్థలాల లో నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను గుర్తిస్తామని అధికారులు తెలిపారు.అనంతరం శ్రీ కురుమూర్తి స్వామిని ఎమ్మెల్యే తో పాటు ఆర్ అండ్ బి ఈ ఎన్ సి తోపాటు అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొండ దిగిన జాతర మైదానంలో ఆయన మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ ఆలయ అభివృద్ధి కి అంకితభావంతో పని చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.గత ఎమ్మెల్యే ప్రజాభిప్రాయం లేకుండానే పనులు చేపట్టారని తద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ నరసింగం ,ఈ ఈ దేశ్ నాయక్, ఏ ఈ శ్రీరామ్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, పార్టీ ఆయా మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు కథలప్ప, ప్రశాంత్, మాజీ కోఆప్షన్ మహమూద్ ,వట్టెం శివ కుమార్, ప్రతాప్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, దామోదర్ ,గంజి బాలరాజ్, ధనుంజయ, ఫిలోగు.శేఖర్. ప్రతాప్. శ్యామ్ సన్. జయరాజు. నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది

## - బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షుడు గోవింద్ నాయక్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆంగోత్ గోవింద్ నాయక్ ఏస్.టీ. మోర్చ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరు ఏవో శంకర్ కు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేస్తున్న మోసాలపై తప్పుడు ప్రచారాలపై ఫిర్యాదు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తేదీ 26 ఆగస్టు 2023 నాడు చేవెళ్ల బహిరంగ సభలో ఎస్సీ, ఎస్టీ (ట్రైబల్ డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలల వ్యవధిలోనే అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇప్పటికీ నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తుంది అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న ట్రైబల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా తీవ్రంగా ఖండిస్తూ తెలుపబడిన హామీలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే న్యాయం చేయాలి అన్నారు .ఈ కార్యమంలో బీజేపీ ఎస్.టీ. మోర్చ జిల్లా అద్యక్షులు ఆంగోత్ గోవింద్ నాయక్, ప్రభు నాయక్, రఘు నాయక్, లక్ష్మణ్ నాయక్, జితేందర్ నాయక్, శంకర్ నాయక్, అశోక్ నాయక్, జుక్యా నాయక్, మహేందర్, హిరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్ర విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ -రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి




**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో గణిత శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో మొదటి సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, గణిత శాస్త్ర విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని, మానవ జీవితంలో గణితముకు అంతర్భాగమని, పోటీ పరీక్షలలో నెగ్గాలంటే బేసిక్స్ మాథ్స్ పైన అవగాహన ఉండాలని, గణిత శాస్త్ర విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఇన్ చంద్ర కిరణ్, వి భాగాధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి, అధ్యాపకులు నాగరాజు, సురేష్ గౌడ్, మధు పాల్గొన్నారు.

# నేటి యువత దేశం కోసం పని చేయాలి : జిల్లా కన్వీనర్ సతీష్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మిడ్జిల్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 26, 1999న పాకిస్థాన్ సైన్యాన్ని తరిమికొడుతూ కార్గిల్‌లో భారతదేశం విజయ పతాకాన్ని ఎగురవేసింది. అప్పటి నుంచి భారతదేశం ప్రతి సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటుంది. శత్రుదేశంపై విజయం సాధించి నేటికి సరిగ్గా 25 ఏళ్లు. ఈ రోజు భారతదేశాన్ని విజయపథంలో నడిపించిన సైనికుల ధైర్యసాహసాలకు అంకితం చేయబడింది. దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించే రోజు కూడా. 1999లో ఇదే రోజున కార్గిల్ మంచు శిఖరాలపై దాదాపు మూడు నెలల పాటు సాయుధ పోరాటం జరిగింది. భారత దళాలు పాకిస్థాన్ రేంజర్లపై తమ విజయాన్ని ప్రకటించాయి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ డి కన్వీనర్ శేఖర్, శివ, పవన్, నవీన్,దీపు,శ్రీను, అరుణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం పశువుల సంత నిలిపివేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 28ఆదివారం రోజున సీఎం బహిరంగ సభ నేపథ్యంలో పశువుల సంత నిలిపివేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుత్ర గేట్ నుండి హైదరాబాద్ చౌరస్తా, మీదుగా మహబూబ్‌నగర్ చౌరస్తా నుండి బిఎస్ఎన్ఎల్ టవర్ వరకు వీధి వ్యాపారులు, తోపుడు బండ్లు వ్యాపారులు ఎవరు తమ వ్యాపారాలు రోడ్డు ఇరువైపులా నిర్వహించరాదని సూచించారు, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అభివృద్ధికి నోచుకోని సుభాష్ నగర్ !

## - అస్తవ్యస్తంగా రోడ్లు - రోడ్డుపై పారుతున్న మురికి నీరు - పట్టించుకోని వార్డు కౌన్సిలర్







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎనిమిదో వార్డు సుభాష్ నగర్ కాలనీ అభివృద్ధికి నోచుకోవడం లేదని కాలనీవాసులను వాపో తున్నారు. చినుకు పడిందంటే చిత్తడే అన్న చందంగా రోడ్లన్నీ అద్వానంగా తయారయ్యాయి, పట్టణమంతా ఒక విధంగా సుభాష్ నగర్ ఒక విధంగా అభివృద్ధిలో కుంటు పడిందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు, ఎన్నికల సమయంలో అది చేస్తాం ఇది చేస్తామని చెప్పి వార్డు కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు పేర్కొంటున్నారు, నాగర్ కర్నూల్ రోడ్ నుండి బ్రిలియంట్ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్, శిశు మందిర్ స్కూల్ మీదుగా ఉన్న రోడ్డు మరింత అద్వానంగా మారి వాహనదారులు, బడి పిల్లలు బురదలో జారి పడుతున్న వార్డు కౌన్సిలర్ కు పట్టదా అని కాలనీవాసులు విమర్శలు గుప్పిస్తున్నారు, గుంతల రోడ్లతో చెరువుల తలపించే విధంగా తయారయ్యాయని పట్టించుకునే నాధుడే కరువయ్యారని పేర్కొంటున్నారు, వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో ఈగలు, దోమల బెడద ఎక్కువైందని నివారణ చర్యలు చేపట్టడం లేదని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు, కొన్ని డ్రైనేజీలు, పూడిక తీయక చెట్లు మొలిచి అస్తవ్యస్తంగా తయారయ్యాయని, సరైన డ్రైనేజీలు, సిసి రోడ్లు లేక ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని వార్డ్ కౌన్సిలర్ ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతే కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని ప్రజలు పేర్కొంటున్నారు, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టించుకోని డ్రైనేజీలు, సిసి రోడ్లు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

**వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరిస్తాం..** వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. గుంతలుగా మారిన రోడ్లకు మట్టి పోయిస్తామన్నారు, రోడ్లపై పారుతున్న మురికి నీరు సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. వార్డులో నెలకొన్న సమస్యలు ఆ వార్డు కౌన్సిలర్ తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను గుర్తించి పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. - ***కమిషనర్ ఆశ్రిత్ కుమార్***

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వ్యవసాయ రంగానికి పెద్దపీట



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** 2024 25 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2, 91,159 కోట్ల రూపాయలు ప్రవేశపెట్టిందని ఇందులో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ అన్నదాతలకు ఆలంబనగా నిలుస్తూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ నోటికి నోరు శాతం రైతు పక్షపాత బడ్జెట్ అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు అచ్చంపేట పట్టణంలోని ప్రజా పాలన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకునిను బడ్జెట్ రూపొందించడం జరిగిందని. ఆరు గ్యారెంటీలకు హామీ పత్రం ఈ బడ్జెట్ అని.ఆర్భాటపు అంకెలు కాదు, వాస్తవపు లెక్కల బడ్జెట్ ఇది.కేంద్రం వివక్ష గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య%ౌ%తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలా ఈ బడ్జెట్ ను రూపొందించిన డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమాత్యులు మల్లు భట్టీ విక్రమార్కకి, వారి బృందానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అభినందనలు తెలిపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన అహంకారకపూరితమైన మాటలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై అనవసరమైన రాద్ధాంతం చేయడం సిగ్గుచేటని,గత ప్రభుత్వ హాయంలో ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని, అమలు గాని హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలు మోసం చేసినటువంటి గంత కేసీఆర్‌కి దక్కిందని అన్నారు. బడ్జెట్ 100% రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రజల సంక్షేమం కొరకై రూపొందించిందని ప్రజలు ప్రభుత్వం పట్ల బడ్జెట్ పట్ల ప్రగాఢ విశ్వాసం తెలియజేస్తున్నారని అన్నారు.

# రఘుపతిపేట్ బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి : సిపిఎం డిమాండ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రఘుపతిపేట్ బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం రఘుపతిపేట్ గ్రామంలోని కల్వకుర్తి తెలకపల్లి ప్రధాన రహదారి పై ఉన్న దుందుభి వాగు పై నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల వాగు ఉధృతి కొనసాగితే వ్యవసాయదారులు, ప్రజలు, వాహనదారులు, బస్సులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు, దాదాపు రెండు నెలలు వరకు రాకపోకలు బంద్ అవుతాయని తెలిపారు, ఈ రోడ్డు మార్గం గుండా మూడు నియోజకవర్గాల ప్రజలు రవాణా కొనసాగిస్తారని బ్రిడ్జి నిర్మాణం శాంక్షన్ అయ్యి సంవత్సరం గడుస్తున్న పనులు ప్రారంభించడం లేదన్నారు, ఈ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం మెరుగు పరచడం కోసం ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ జిల్లా కార్యదర్శి పరశురాములు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సి. బాల్ రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు అశోక్, లక్ష్మయ్య, రఘుపతిపేట్ గ్రామస్తులు అంజయ్య గౌడ్, ఏసు భీమయ్య కృష్ణాజి, కెవిపిఎస్ నాయకులు మల్లేష్, ఇదమయ్య, శంకర్, వడ్డెమాన్ శేఖర్, సిఐటియు రాముడు తదితరులు ఉన్నారు.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ 25వ వార్షికోత్సవం వేడుకలు - జిహెచ్ఎం బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** కార్గిల్ యుద్ధంలో విజయం భారత సైన్యం ధైర్యసహసాలకు తిరుగులేని జాతీయ కర్తవ్యానికి నిదర్శనమని లింగాల హై స్కూల్ జిహెచ్ఎం బషీర్ అహ్మద్ అన్నారు. కార్గిల్ విజయ్ దివాస్ దినోత్సవం లో భాగంగా శుక్రవారం లింగాల ప్రధాన వీధుల గుండా హై స్కూల్ విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేత పట్టుకొని దేశభక్తిని చాటుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హైస్కూల్ ఆవరణలో కార్గిల్ యుద్ధంలో భారతదేశం విజయం సాధించిన 25వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. భారతదేశ జాతి గౌరవం కోసం పోరాడిన వీరుల త్యాగాలు చిరస్మరణీయమని నివాళులు అర్పిస్తూ కార్గిల్ విజయం ప్రాముఖ్యతను వివరించారు. 3 మే నుండి 26 జులై 1999 నాటికి జరిగిన యుద్ధంలో భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరపాటు దారులను విజయవంతంగా తరిమి కొట్టడంతో అప్పటినుండి సైనికుల త్యాగాలను స్మరించుకోవడానికి ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ దివాస్ ను జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని దేశభక్తిని పెంపొందించు కోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, వెంకటేశ్వర శర్మ,శంకరయ్య, పురుషోత్తం, నరసింహ,కవిత రాణి, మహేశ్వరి, యాదమ్మ, సుజాత పర్వన బేగం తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా దరఖాస్తు చేసుకోండి : మండల వ్యవసాయ అధికారిని శ్రీలత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రైతు బీమాదరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని శ్రీలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 28 తేదీ వరకు పట్టా పాస్ బుక్కులు వచ్చిన రైతులు, ఇంతవరకు చేసుకొని రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆధార్ లో నామిని చనిపోతే మార్పు కోసం చివరి తేదీ ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు, రైతు బీమా దరఖాస్తు చేసుకున్న రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసు బుక్కు, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లు జతచేసి ఏవో, ఏఈఓ సమక్షంలో దరఖాస్తు ఫారం లో సంతకం చేసి ఇవ్వాలని సూచించారు, 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 వరకు జన్మించిన రైతులు రైతు బీమా కు అర్హులన్నారు, ఆగస్టు 5వ తారీఖు వరకు దరఖాస్తు చివరి తేదీ అని ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఏవో శ్రీలత కోరారు.

## గణితమెలకువలతో ఉజ్వల భవిష్యత్తు




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం గణితం పై సెమినార్ నిర్వహించారు. ఒకరోజు జాతీయ సదస్సు "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మ్యాథమెటికల్ ఎడ్యుకేషన్ పెడగోగికల్ ఇన్నోవేషన్స్ "అనే అంశానికి సంబంధించి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ, గణితశాస్త్ర విద్యలో ఆధునిక పోకడలకు సంబంధించి డిజిటల్ టూల్స్‌ను వినియోగించి ఉన్నత విద్యారంగంలో తీసుకురావలసిన మార్పుల గురించి, పరిశోధనలపై ఈసెమినార్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. అలాగే ఈ ప్రస్తుత నిర్వహించబడే జాతీయ సెమినార్ అన్ని రకాల సబ్జెక్టులతో సమ్మిళితమై ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ విశ్వవిద్యాలయాల నుండి మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అధ్యాపకులు ప్రొఫెసర్స్ రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొనే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఒకరోజు జాతీయ సదస్సుకు "తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ " వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న సందర్భముగా రాష్ట్రంలోనే కాదు జాతీయస్థాయిలో ఆసక్తిగల అభ్యర్థులు స్కాలర్స్ పరిశోధకులు గణితశాస్త్రంలో వస్తున్నటువంటి మార్పులు మెలుకువలు విద్యా విధానంపై పరిశోధన పత్రాలను సమకూర్చడానికి లేదా ప్రజెంట్ చేయడానికి ఇదొకటి చక్కటి అవకాశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి.విజయలక్ష్మి, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాజేశ్వరి, రవళి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంగాధర్ మరియు కళాశాల ఇతర అధ్యాపకులు కేశవర్ధన్ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, ప్రదీప్ పాల్గొన్నారు.

## పల్లెల్లో వైభవంగా కౌడిపీర్ల ఉత్సవాలు



**లింగాల, మేజర్ న్యూస్:** మండలంలోని పల్లెల్లో సాంప్రదాయ రీతిలో కౌడి పీర్ల ఉత్సవాలు వైభవంగా జరుపుకుంటున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా హిందువులు, మహమ్మదీయులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే మొహరం పండుగ ముగిసిన మరుసటి రోజున లింగాల, అంబట్ పల్లి తదితర గ్రామాలలోని పీర్ల మసీదుల లో కౌడి పీర్ల(చిన్న పీర్లను) ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఎంతో విశిష్టత కలిగిన కౌడి పీర్ల ఉత్సవాలను పెద్దలతో పాటు చిన్న పిల్లలు నిర్వహించు కోవడం విశేషం. ముఖ్యంగా మొహరం వేడుకలను స్ఫూర్తిగా తీసుకుని చిన్నారులు పెద్దలను అనుకరిస్తూ చిన్న పీర్ల( కౌడి పీర్ల) వేడుకలను జరుపు కుంటున్నారు. ఉత్సవాలలో భాగంగా 8వ రోజు శుక్రవారం పీర్ల మసీదుల దగ్గర భక్తుల కోలహాలం కల్పించింది. పీర్ల మసీదుల దగ్గర ఏర్పాటు చేసిన అగ్నిగుండం చుట్టు తప్పెట దరువుల మధ్య పురుషులు అలయ్ ఆడుతూ, మహిళలు బొడ్డెమ్మలు ఆడుతూ లయబద్ధంగా నృత్యాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. పీర్లను పూలదట్టీలు, చాదర్లతో అలంకరించి లింగాల పురవీధుల గుండా డప్పుల మోతల మధ్య ఊరేగించగా భక్తులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం కౌడి పీర్ల ముగింపు వేడుకల్లో కులమతాల కతీతంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కుబడును చెల్లిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటం : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేట పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వారి సమస్యలు తెలుసుకుంటూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ అనేక సమస్యల సాధనకై ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని అన్నారు. అనేక విధాలుగా సమస్యలు తెలుసుకొని బస్సు సమస్య మరియు హాస్టల్లో సమస్యలు అనేక రకాలుగా ఉన్నటువంటి పరిస్థితి ఉందని వారు అన్నారు. అదేవిధంగా సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల పక్షాన విద్యార్థుల వెంట ఉండి పనిచేసే ఆర్గనైజేషన్ ఎస్ఎఫ్ఐ అని వారు అన్నారు.అదేవిధంగా పెండింగ్ స్కాలర్షిప్లో, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, ప్రభుత్వం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సుల్తాన్, టౌన్ కమిటీ సభ్యులు , ఉదయ్, శివ, ఉదయ్, అఖిల్, అనిల్, హేమ, ఉష ,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఎస్టీ హాస్టల్ విద్యార్థులు

**- ఈ సంవత్సరము స్కూల్లో ఓపెన్ అయినప్పటి నుంచి మాకు అందాల్సినవి అందడంలేదని విద్యార్థుల యొక్క ఆవేదన**



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో ఎస్టి హాస్టల్లో విద్యార్థుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు వెళ్లి విద్యార్థులతో సమస్యలను తెలుసుకొని మాట్లాడుతూ ఈ యొక్క ఎస్టి హాస్టల్లో 120 మంది విద్యార్థులు 80 .90 కిలోమీటర్ల దూరం నుండి కుటుంబానికి తల్లిదండ్రులకు దూరమై చదువు కోసం రావడం జరిగింది వారు కలలుగానే రీతిలో ఇక్కడ ఉన్నటువంటి హాస్టల్లో వసతులు లేకపోవడం బాధాకరం ఇక్కడ 16 బాత్రూంలు ఉండగా 2 బాత్రూంలు మాత్రమే పనిచేయడం జరుగుతుంది వాటర్ ట్యాంకు రెండు సంవత్సరాల నుంచి పని చేయడం లేదు హాస్టల్లో ఉన్నటువంటి ఒక బోరు ఒక బోరింగు రెండు పనిచేయడం లేదు దీని వలన విద్యార్థులు చాలా అవస్థలకు గురి కావడం జరుగుతుంది స్థానాలు చేయడానికి గాని కాల కృత్యాలకు చాలా ఇబ్బందికరంగా కావడం జరుగుతుంది ప్రతిరోజు ఇవ్వాల్సిన మెనూను స్కూల్ ఓపెన్ అయినప్పటి నుండి ఇవ్వడం లేదు వార్డెన్ స్థానికంగా హాస్టల్ లో లేకపోవడం విద్యార్థులకు రాత్రివేళ ప్రమాదవశాత్తు ఏమన్నా జరుగుతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని విద్యార్థులకు స్టడీ అవర్స్ ఎవరు నిర్వహిస్తారని వాడన్ చెప్పాల్సిన అవసరం ఉంది ఇప్పటినుండి అయినా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని హాస్టల్ పరిసరాలను శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తమరి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి హాస్టల్స్ ను తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం

**- మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు, మున్సిపల్ కమిషనర్, పట్టణ కౌన్సిలర్లు**



**కొల్లాపూర్ మేజర్‌న్యూస్:** పచ్చని తెలంగాణనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు కొల్లాపూర్ పట్టణంలోని మిని స్టేడియం ఆవరణంలో పట్టణ కౌన్సిలర్లు, విద్యార్థులతో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం మొక్కలను నాటలని, నాటిన ప్రతి మొక్కను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని అన్నారు.అలాగే పట్టణంలోని ప్రభుత్వం స్థలాలు, పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో అధిక సంఖ్యలో మొక్కలు నాటి రక్షించాలని మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ చైర్ పర్సన్ గారు ఈ సందర్భంగా అదేశించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహిముదా బేగం ఖాదర్ పాషా, పట్టణ కౌన్సిలర్లు రహీం పాషా, బరిగెల రాముడు యాదవ్, కర్నె అలివేలు వాసు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, గర్ల్స్ కాలేజ్ ప్రిన్సిపాల్, గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి : పారిశ్రామికవేత్త ఇఫ్ఐఎస్ఇ చైర్మన్ కే.బి.వెంకట్



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో శుక్రవారంఎమర్జింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్టార్ట్ అప్ ఇంటర్ ప్రెసెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీలు పారిశ్రామికవేత్తల సదస్సులో ఎమర్జింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్టార్ట్ అప్ అండ్ ఇంటర్ ప్రిన్సెస్ జాతీయ అధ్యక్షులు కేబి వెంకట్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా కే.బి.వెంకట్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి స్కీములు, లోన్లను సద్వినియోగం చేసుకొని తమ వ్యాపారం పెంచుకొని పెద్ద ఎత్తుకు ఎదగాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీలు ఎదిగిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అణగారిన కులాలు అన్ని రంగాల్లో రాణించాలని వెంకట్ ఆశ భవాని వ్యక్తం చేశారు.. ఎస్సీ ఎస్టీలకు మా సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి ఎదుగుదలకు కృషి చేస్తామన్నారు. కెనరా బ్యాంక్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ.. కొన్ని ప్రత్యేకమైన లింక్ క్యాపిటల్. ముద్ర .పి ఎం ఈ జి పి స్టాండర్డ్ ఆఫ్ ఇండియా, తదితర పాలసీల గురించి వివరించారు. నేషనల్ ఎస్సీ ఎస్టీ హైదరాబాద్ ఇన్చార్జి సురేష్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీలకు వచ్చే స్కీం ల గురించి తెలిపారు. జిఎం.డిఐసి నాగర్ కర్నూల్ రవికిరణ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఇండస్ట్రియల్ పాలసీల గురించి క్లుప్తంగా వివరించారు.ఈ ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సులో ఈ ఎఫ్ ఐ ఎస్ ఈ సంస్థ ట్రెజరర్ తలారి రాజు జిల్లాలోని ఎస్సీ ఎస్టీలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు బడ్జెట్లో పెద్దపీట - కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత 2024 - 25 పూర్తిస్థాయి బడ్జెట్‌లో ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులు శరవేగంగా అభివృద్ధి చేసేందుకు పెద్దపీట వేశామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు అనుగుణంగా ఉందని తెలిపారు.మొత్తం బడ్జెట్లో నాలుగో వంతు వ్యవసాయానికే కేటాయించడం రైతుల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాము తెలుస్తుందన్నారు.వ్యవసాయ రంగానికి 70.5 9 కోట్లు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్లో ఉమ్మడి జిల్లాల్లో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు నత్త నడకన సాగుతున్న ప్రాజెక్టులకు పెద్దపీట వేశారని వారు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 1285 కోట్లు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 715 కోట్లు బీమా ప్రాజెక్టు 83.4 కోట్లు నెట్టెంపాడు ప్రాజెక్టుకు 411.74 కోట్లు , సంఘం బండ 1087.9 ఒక కోట్ల , ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడిన పాలమూరు ఉమ్మడి జిల్లాలోని కొడంగల్ ఎత్తిపోతల పథకానికి ఇప్పటికే నిధులు కేటాయించి శరవేగంగా పనులు జరుగుతున్నట్లు వారు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యతను ఎంచుకొని ప్రాజెక్టుల పనులను అనుకున్న సమయంలో పూర్తిచేసి జిల్లాలోని ప్రజలకు త్రాగునీరు సాగునీరు అందిస్తామని తెలిపారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలన అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి ,అమలులో నిధులు కేటాయించకుండా గారడీ పాలన చేసిందని ఆ తప్పు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ చేయదని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ పి జె బెనహర్ గిరిజన సంఘం అధ్యక్షులు శేఖర్ నాయక్ సాయిబాబా మైనార్టీ విభాగం అధ్యక్షులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - జిల్లా బీఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముస్లింల సంక్షేమాన్ని విస్మరిస్తుందని జిల్లా బీఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైనార్టీ బడ్జెట్లో 4000 కోట్లు కేటాయిస్తామని , మహిళలు , యువతకు స్వయం ఉపాధి కొరకు 1000 కోట్లు కేటాయిస్తామని , నిరుద్యోగభృతి , పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు రూ.10,000, ఇంటర్ పాసైన విద్యార్థుల రూ.15000, డిగ్రీ పాసైన విద్యార్థులకు రూ.25000, పీహెచ్‌డీ చేసిన వారికి రూ. లక్ష , అబ్దుల్ కలాం తోఫా కింద రూ.5,00,000లక్షలు, ప్రభుత్వ మైనారిటీ శాఖలలో ఖాళీలు భర్తీ చేస్తామని హామీలు ఇచ్చి నేడు విస్మరించడం తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు ప్రత్యేక డీఎస్సీ , ఇండ్లు లేని పేద మైనార్టీలను గుర్తించి వారికి ఇంటి స్థలం కేటాయింపు, పెంపు రూ.1,60,000షాది ముబారక్, ఇమామ్ మౌజన్ జీతం రూ.12,000 పెంపు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ కేవలం ముస్లిం మైనార్టీ ఓట్లను ఓటు బ్యాంకు గానే వాడుకుంటుంది తప్ప వారి సంక్షేమం విస్మరించిందని ఆయన అన్నారు. ముస్లింలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సైనికుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా చంద్రశేఖర్ గౌడ్



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల సైనికుల సంక్షేమ సంఘం నూతన కమిటీనీ శుక్రవారం ఏకగ్రీవం గాఎన్నుకున్నారు మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన చంద్రశేఖర్ గౌడ్. గౌరవ అధ్యక్షునిగా వెంకట్ రెడ్డి. ఉపాధ్యక్షునిగా. పురుషోత్తమాచారి. జర్నల్ సెక్రటరీగా. ప్రవీణ్ రెడ్డి. జెయింట్ సెక్రటరీగా భీమయ్య. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా. తిరుపతయ్య. వెంకటేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సైనికసంక్షేమంకోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

## నిధుల దుర్వినియోగంపై విచారణ



**పదర, మేజర్ న్యూస్ :** పదర పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ 83 వేల 500,15వ, ఫైనాన్స్ నిధులను దుర్వినియోగం చేశాడని మాజీ సర్పంచ్ దశరథ నాయక్, ఉపసర్పంచ్ చంద్రమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం నాడు జిల్లా పంచాయతీ అధికారి టి, కృష్ణ విచారణ చేపట్టారు, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈరోజు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు, దుర్వినియోగం అయిన 83 వేల 500 రూపాయలను రికవరీ చేసి పంచాయతీ కార్యదర్శి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిపిఓ కృష్ణ తెలిపారు, డి ఎల్ పి ఓ వెంకటయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఇటీవల వనపర్తి జిల్లా కోర్టులకు సంబంధించి ప్రభుత్వం నియమించిన పిపీలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాలరెడ్డి జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించి పూల మొక్కలు అందజేశారు. సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు పీపిలను పరిచయం చేశారు. గోపాల్ రెడ్డి,జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా, బాలయ్య యాదవ్ అడ్డినల్ సీనియర్ సివిల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో పాటు రవీందర్, అసిస్టెంట్స్ సెస్సన్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు పిపీలుగా ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాదితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించాలని విజ్ఞప్తి చేశారు.సీనియర్ పిపీ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా కోర్టులలో పీపీలు కేసుల సత్వర పరిష్కారం, న్యాయసహాయం అందించటంలో ముందుంటారని హామీ ఇచ్చారు.

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ సీఈవో



**వనపర్తి, మేజర్‌న్యూస్ :** వనపర్తి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జిల్లా ప్రజా పరిషత్ స్పెషల్ ఆఫీసర్ సంచిత్ గంగ్వార్ జన్మదినం సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్ రెడ్డి, డీఆర్‌డీవో పీడీ ఉష, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టుమీది భానుప్రసాద్, పర్యవేక్షకులు లక్ష్మీకాంతరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, తదితరులు శాలువాతో సన్మానించి , ఇంచార్జీ కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణ ఇన్చార్జీ ఎంఈవో గా గోపాల్ నాయక్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన ఇన్చార్జీ ఎంఈవో గోపాల్ నాయక్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యాధికారి కి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, శేఖర్,తిరుపతి, తాయప్ప,నల్లే శివరాజ్, సిఆర్పి అమీన్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసమర్ధ పాలన వల్లనే కాల్వకు నీళ్లు రాలే





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గుడిపల్లి రిజర్వాయర్ దగ్గర మోటర్లు స్టార్ట్ చేసి రెండు రోజులైనా %ం%8 కాల్వకు నీరు రాలేదని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్లనే నీళ్లు రాలేదని మాజీ వైసీపీ చంద్రశేఖర్ అన్నారు ఈ కాలువ నీటి మీద దాదాపుగా 6 మండలాలు 25 గ్రామాలకు పైగా రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తున్నట్లు తెలిపారు దాదాపు 23 వేల ఎకరాలు ఆకట్టు ఉంది దీనికి సంబంధించి చిన్న చిన్న పనులు ఇంతకుముందుకే కాల్వపనులు చేయకుండా నీళ్లు వచ్చాక మరమ్మతులు చేయడం జరుగుతుందని దీంతో పంటలు వేసి సమయం అయిపోవడం జరుగుతుందని తర్వాత రైతులకు ఎన్ని నీళ్లు ఇచ్చిన ఎలాంటి ఉపయోగం ఉండదని ఆయన గుర్తు చేశారు గత ప్రభుత్వంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నెలరోజులు ముందుగానే పర్యవేక్షించి ఏ ఏ పనులు చేయాలో మరమ్మతులు చేయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పను లు చేయించారని తెలిపారు దీంతో రైతులకు ఏ లాంటి ఇబ్బందులు ఉండేవి కావు అని అన్నారు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలు చొరవ తీసుకొని డిలీట్ కాలువకు త్వరగా నీళ్లు విడిపించాలని రైతులు కోరుతున్నారు లేనిచో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గోపాల్పేట మండల నాయకుల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని తెలిపారు.

# ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - మున్సిపల్ కమీషనర్ కి వినతి అందజేసిన బీజేపీ ఎస్సీ మోర్చ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో బీజేపీ ఎస్సీ మోర్చ ఆద్వర్యం లో శుక్రవారం మున్సిపాల్టీ కమిషనర్ కలిసి ఎన్నికల సమయం లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అలాగే చేయూత పింఛన్, ఇందిరమ్మ ఇళ్ళను మంజూరీ చేయాలని, వృద్ధులకు, వితంతువులకు, బీడీ, కల్లుగీత, చేనేత కార్మికులకు, ఒంటరి మహిళలకు, ఏయిడ్స్, ఫైలేరియా వ్యాధి గ్రస్థులకు, డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులకు 4 వేలు, వికలాంగ, దివ్యాంగులకు రూ.6 వేల చొప్పున ప్రతి నెల చేయూతను అందిస్తామని అలాగే ఇల్లులేని ప్రతి కుటుంబానికి తెలంగాణ ఉద్యమ కారులకు 250 చ.గజాల ఇంటి స్థలంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని అధికార పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా నేటికి ఏ ఒక్కరికి పింఛన్ కానీ, ఇందిరమ్మ ఇళ్ళుకానీ మంజూరీ చేయలేదు. కేవలం ఓట్ల కోసమే ఉచిత హామీలు ఇచ్చినట్లు అనిపిస్తుంది. అధికారపార్టీ ప్రజలను మోసం చేయకుండ మధ్యపెట్టకుండ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నియూ వెంటనే నెరవేర్చాలని ఈ విషయం ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తమరు తీసుకెళ్ళి హామీలు నెరవేరేలా చేయగలని చూడాలని వివిధ డైమండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అధికార పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చకపోతే భారతీయ జనతా పార్టీ యస్సీ మోర్చ, ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి యస్.విజయకుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర సీనియర్ నాయకులు టి. ఆశప్ప యస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు, కొండన్ గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కిరణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఉపాధ్యక్షులు సైదప్ప, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ విజయ్ పట్టణ అధ్యక్షులు లింగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో దోమల నివారణపై విస్తృత అవగాహన కల్పించాలి - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



వనపర్తి మేజర్ న్యూస్ : గ్రామాల్లో పరిశుభ్రత దోమల నివారణ పై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా రేవల్లి, గోపాల పేట మండలాల్లో పర్యటించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. రేవల్లి మండలంలోని పాత తండా, తల్పనూర్, నాగపూర్, బండ్రాయిపాకుల గ్రామాలను సందర్శించి డ్రైడే నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు కాలువల పూడిక ఎప్పటికప్పుడు తీస్తూ మురుగు నీరు సజావుగా పారే విధంగా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని దోమల నివారణ కు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో బయట పడిఉన్న కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, మూతలు పడేయడం వల్ల వాటిలో నిలిచే కొద్దిపాటి వర్షం నీళ్ల లో డెంగ్యూ దోమలు గుడ్లు పెట్టీ వాటి సంతానం వ్యాప్తి చెందిస్తాయన్నారు. అందువల్ల వాటిని లేకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాలువలు శుభ్రం చేసి సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలని అదేవిధంగా మంచి నీటి ట్యాంక్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి రిజిస్టరు లో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీ లో రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గోపాల్ పేట మండలంలోని జడ్పి హైస్కూల్లో మొక్కలు నాటారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రేవల్లి మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏపీఓ, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## బాలల హక్కులను కాపాడుకుందాం - జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి బి శ్రీలత



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** బాలల హక్కులను కాపాడుకుందామని వనపర్తి జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి బి శ్రీలత అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలల కోసం రాజ్యాంగం ఎన్నో హక్కులను కల్పించిందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. విద్యార్థుల దశలోని చట్టాలపై అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. బాలల సంరక్షణ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని విద్యార్థులకు వివరించారు. పిల్లలకు ఉద్దేశించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. బిక్షాటన బాల కార్మికులు గా పిల్లలను మార్చడం సరికాదన్నారు. పిల్లలను పెట్టి చాకిరీ చేయడం, కిడ్నాప్ చేయడం వంటి నేరాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. మహిళల కోసం సఖి కేంద్రాలు అమలు అవుతున్నాయని ఏవైనా సమస్యలు వీరికి తలెత్తితే ఆ కేంద్రాలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని వారిని అన్ని విధాల తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో ఆశించిన లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు మరియు సఖి కేంద్రం లీగల్ అడ్వైజర్ డి.కృష్ణయ్య, న్యాయవాదులు నరేందర్ బాబు, నిరంజన్ బాబు ,సఖి కేంద్ర నిర్వాహకురాలు ఎం కవిత ,కళాశాల ప్రధానాచార్యులు ఇందిరా ఝాన్సీ భాయి, అధ్యాపకులు శారా, అనిత ,సుప్రియ మరియు అధ్యాపకుల సిబ్బంది లోకదాలత్ కోర్టు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు నిలిపివేసిన ఆర్టీసీ బస్సులను పునః ప్రారంభించాలి : పి.డి.ఎస్.యు



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా లోని కోటకొండ, అభంగాపూర్, బండగుండ, తిరుమలాపూర్ , గనిమోనిబండ , బూనీడు గ్రామాలకు నిలిపివేసిన ఆర్టీసీ బస్సులను తిరిగి నడిపించాలని సింగారం మెయిన్ రోడ్ మీద పి డి ఎస్ యు ఆధ్వర్యంలో రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఆర్టీసీ డిపో ఇన్చార్జి అలువేలు వచ్చి సోమవారం నుంచి ఆర్టీసీ బస్సు పునః ప్రారంభిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరామించడం జరిగింది. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, (పివైఎల్) జిల్లా ఉపాధ్యక్షులు సలీం (పిడిఎస్‌యు) జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ నాయకులు మహేష్, సురేష్, విటల్ పాల్, లక్ష్మణ్, మోహన్, అనురాధ, రేణుక, నందిని, గీత, భూమిక, భవాని, దీప, చరణ్, లక్ష్మీనారాయణ, అశోక్, లక్ష్మీకాంత్‌తో పాటు ఆహా గ్రాముల విద్యార్థులు రాస్తారోకోలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
27 జూలై 2024

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి
## కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను వ్యవసాయ కార్మికులను గ్రామీణ పేదలను రైతులను అసంఘటిత కార్మికులను మధ్యతరగతి వర్గాలను నిరాశపరిచిందని. రైతు కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 ఎంపీ స్థానాలు కలిగిన తెలంగాణకు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్లో మొండిచేయి చూపించారని పాలమూరు ఎత్తిపోతలను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించలేదని మూషి ప్రక్షాళన గురించి రాష్ట్ర ప్రభుత్వం మొరపెట్టుకున్న స్పందించ లేదన్నారు నిరుద్యోగ సమస్యపై నిర్దిష్ట ప్రణాళిక లేదని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమరావతి 16 వేల. కోట్లు కేటాయించి తెలంగాణ ప్రజలకు వరప్రదాయాన్ని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు బడ్జెట్లో నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపి తెలంగాణ ప్రజల. ఆశలపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లిందని అన్నారు.మధ్యతరగ ఆశలను అడియాశలు చేసిందని పేదల గురించి ఏ ప్రత్యేక పథకం ప్రకటించకపోవడం తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని. బడ్జెట్ ప్రాపర్టీ టాక్స్ 12.5% పెంచడం వల్ల సామాన్యులపై తీవ్ర భారం మోపిందని రేపు ఆర్థిక ఇబ్బందుల కారణంగా సామాన్యులు తమకున్న ప్లాట్ లేదా ఇంటిని అమ్ముకున్న 12.5% ప్రభుత్వానికి టాక్స్ కట్టడానికి బడ్జెట్లో ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బంగారం గడ్డ కాలనీకి చెందిన ఎరుకల చిన్నమ్మ (63) అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న కర్రల స్వప్న భాస్కర్ మానవ దృక్పథంతో స్పందించి 5000 రూపాయలను ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద కుమారుడు సురేందర్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలి



**వెల్దండ. మేజర్‌న్యూస్:** పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలో మోడల్ కళాశాలచే విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలనీ తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాపి డిఎస్‌యు రాష్ట్ర నాయకులు సంతోష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్లు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వము స్పందించిస్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. వెల్దండ మండల కేంద్రంలో ఎస్‌టి బాలికల హాస్టల్ చుట్టూ. ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అర్జున్. నితిన్, పవన్, అనిల్, మల్లేష్, శుక్లాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటుకు స్థల పరిశీలన



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేయాలని బ్యాంక్ అధికారులు శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు బుద్ధారం గ్రామంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకురావడంతో ఆయన స్పందించి యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కు ప్రతిపాదనలు పంపగా బ్యాంకు అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి బ్యాంకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేస్తే చుట్టూ ఉన్న గ్రామాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రామస్తులు బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు గ్రామంలో బ్యాంకు ఏర్పాటుకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్నాయని త్వరలోనే ఏర్పాటుకు సంబంధించిన చర్యలు చేపడతామని అధికారులు గ్రామస్తులకు తెలిపారు బ్యాంకు ఏర్పాటుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి సానుకూలంగా స్పందించడంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అచ్యుత రామారావు, జాంప్లా నాయక్, వెంకటయ్య, పుల్యా నాయక్, పెంటారావు, హర్ష నాయక్, మధుకర్ శెట్టి, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం
### - ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ రాములు




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** భరత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు 3 రోజుల పాటు శుక్రవారం సిఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తునాట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా ఎస్ ఎఫ్ ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ రాములు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీ కూడా ఎలాంటి చర్చ లేదు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు ఈశ్వర్, కాదు,సాయి,కావ్య. మనీషా మానస తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే సందర్భంగా మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**రేవల్లి మేజర్‌న్యూస్:** శుక్రవారం డ్రైడే సందర్భంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మండలంల్లో పర్యటించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. మండలంలోని పాత తండా, తల్పనూర్, నాగపూర్, బండ్రాయిపాకుల గ్రామాలను సందర్శించి డ్రైడే నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. కాలువలు శుభ్రం చేసి సంబంధిత రిజిస్టర్ లో నమోదు చేయాలని అదేవిధంగా మంచి నీటి ట్యాంక్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి రిజిస్టరు లో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ వెంట రేవల్లి మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏపీఓ, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేతలకు కనువిప్పు కలిగేలా రాష్ట్ర బడ్జెట్
### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** ప్రజల నమ్మకాన్ని చూరగొనే విధంగా విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా తొలిసారి రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవే శపెట్టారని చిన్నం బావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు కనువిప్పు కలిగించేబడ్జెట్ అని ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. బడ్జెట్ పై ఆయన విమర్శించడానికి కూడా ఏమీ లేదు. ప్రభుత్వ హామీలతోపాటు ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా ఈ బడ్జెట్ ఉంది". సామాజిక,ఆర్థిక ప్రజాస్వామ్యం లేనిదే... రాజకీయ ప్రజాస్వామ్యం కాజాలదు. రాష్ట్ర బడ్జెట్2,91,159 లక్షల కోట్లు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ నిరుపేదల జీవితంలో మార్పు తీసుకొస్తుంది అని పేర్కొన్నారు.

## ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ నియామకం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కేతావత్ రవి నాయక్ నియామకం అయ్యారు. జిల్లా కార్యాలయంలో ఎస్టి మోర్చా జిల్లా కమిటీకి సంబంధించి ఇద్దరికీ ఎస్టీ మోర్చలో బాధ్యతలు అప్పగించారు. గట్లఖానాపూర్ స్కూల్ తాండకు సంబంధించిన లాల్ సింగ్ నాయక్ ను జిల్లా ఉపాధ్యక్షులుగా, ఖిల్లా ఘనపురం మండలం రోడ్డు మీదీ తాండకు చెందిన లాలూ నాయక్ లను జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియామక పత్రం అందజేసి , భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లాలో ఎస్టీ వర్గానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న సంక్షేమ పథకాల గురించి నరేంద్ర మోడీ చేస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు చేరవేస్తూ పార్టీ ఎదుగుదలలో , ఎస్టీ మోర్చకు సంబంధించి ఉన్నత స్థాయిలో మంచి నాయకులుగా పనిచేస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత ను శుక్రవారం జిల్లా కోర్టు నందు జిల్లా ఎస్పీ గిరిధర్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులపై, న్యాయస్థానం నందు పెండింగ్లో ఉన్న కేసుల పై జిల్లా ప్రధాన న్యాయమూర్తితో చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజవత్, డిఎస్పి జె వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ నాగభూషణ రావు, టౌన్ ఎస్ఐ జయన్న, రూరల్ ఎస్సై బాలయ్య, కోర్టు లైసెన్ అధికారి సత్యం, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

## మండలానికి అంబులెన్స్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే జీఎంఆర్‌కు వినతి



**మదనాపురం, మేజర్‌న్యూస్:** మండలానికి వైద్యపరంగా అంబులెన్స్‌ని మంజూరు చేయాలని గ్రామ నాయకులు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేసి కోరారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అత్యవసర పరిస్థితిలో వైద్య సేవలు అందక ఇతర జిల్లాలకు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారని, పేదవారు ఆర్థిక స్తోమత లేక చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. కొన్ని సమయాల్లో ప్రమాదానికి కూడా గురవుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మదనాపురం మండలానికి అంబులెన్స్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో నితిన్ కుమార్, శ్రీకాంత్ రేణు కుమార్ ప్రకాష్, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ వద్దే కృష్ణ, కృష్ణారెడ్డి, హన్మంతు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో నుంచి పడి మహిళా మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి బస్టాండ్ సమీపంలో ఓమహిళ ఆర్టీసీ బస్సులో నుండి దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన బంకల పెంటమ్మ (49) తన సొంత అక్క గంగమ్మను చూడడానికని మండల పరిధిలోని తాడపత్రి గ్రామానికి ఆమె కొడుకు నాలుగేళ్ల బాలుడు శశాంక తో కలిసి గురువారం రాత్రి ఆర్టిసి బస్సు ఎక్కి వెనక సీట్లు కూర్చున్నది తాడిపర్తి గ్రామం రాగానే బస్సులో వెనుక సీట్లో కూర్చున్న మృతురాలు వచ్చేలోగా బస్ స్టాప్ దాటి ముందుకు వెళ్ళింది అదే సమయంలో పెంటమ్మ డోర్ దగ్గరికి రాగా బస్సుకు డోర్ లేనందున కిందకు దిగింది ఈ విషయం తెలియని డ్రైవర్ బస్సు నడపడంతో కిందపడి వీపు పైన తలకు బలమైన గాయాలు కాగా ఆమెను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుండి మహబూబ్నగర్ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు అర్ధరాత్రి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు అయితే నాలుగేళ్ల కుమారుడిని శశాంకను కండక్టర్ పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

## లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఘనంగా 25వ కార్గిల్ విజయ్ దివస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన అమరజవాన్లకు లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు డీవీ చారి ఘనంగా నివాళులు అర్పించారు. లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకొని లయన్స్ క్లబ్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ల త్యాగాలకు గుర్తుగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆ తర్వాత లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ కు నేటితో 25 ఏళ్లు పూర్తయిందని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, సీనియర్ సభ్యులు కోళ్ళ వెంకటేష్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, చందాపురం చంద్రశేఖర్, అంబాదాస్ రావు, కట్టా వెంకటేష్, మామిళ్ల పృథ్వీరాజ్, రవికుమార్ గౌడ్, శరణప్ప, పీఈటీ అంబ్రేశ్, శాంతినికేతన్, భారతీయ విద్యా నికేతన్ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : అదనపు కలెక్టర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గ్రామాల్లోప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాలను సందర్శించి సదుపాయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు అంతకుముందుకు మండలంలో డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు గ్రామాల్లో మురుగు కాలువల పూడిక ఎప్పటికప్పుడు తీస్తూ మురుగునీరు సజావుగా పారే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు అదనపు కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి ఎంపీడీవో శంకర్ నాయక్ ఏపీవోనరేందర్ గ్రామ కార్యదర్శి బాలరాజు ఈజీఎస్ ఇంజనీర్ కరుణాకర్ తదితరులున్నారు.

## మురుగునీరు నీటినిల్వలు ప్రమాదకరం



**వీపనగండ్ల. మేజర్న్యూస్:** గ్రామాల్లోని విధిరోడ్లపై మురుగునీటి ప్రవాహాన్ని అరికట్టడంతో పాటు మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఆయా గ్రామాల ప్రత్యేకధికారులు ప్రజలకు సూచించారు. శుక్రవారం డ్రైడే సందర్బంగా విపనగండ్లతో పాటు ఆయాగ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు నిర్వహించడం జరిగింది. మురుగునీటి నిల్వల ప్రదేశాల్లో బ్లీచింగ్ పొడర్ చల్లి చాలా రోజులుగా పనికిరాని వస్తువుల్లో ఉన్న నిల్వ నీటిని పారబోయడం జరిగింది. ప్రజలు తాగుజాగ్రత్తలు పాటిస్తేనే వర్షకాలంలో రోగాలబారినుండి బయటపాడుతారని ప్రజలు గమనించలన్నారు. పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్మికులు సమయనుకూలంగా విధులను నిర్వహించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు. వైద్యసిబ్బంది. అంగన్వాడీ. ఆశ వర్కర్లు. పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : కాంగ్రెస్ సినీయర్ నాయకుడు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందనడానికి రైతులకు ఇచ్చిన హామీల అమలే నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ మండల సినీయర్ నాయకుడు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వీపనగండ్ల లో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే రైతు రుణమాఫీకి చర్యలు చేపట్టి లక్ష వరకు ఉన్న పంటరుణాలు మాపీ చేయడం జరిగిందని లక్ష్యం మేరకు పంట రుణాలను నిబంధనల మేరకు మాఫీ చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాలసిన అవసరం లేదన్నారు. ఇప్పటికే మంత్రి జూపల్లి కృష్ణారావు గ్రామాల వారీగా అభివృద్ధి కోసం తాగు కార్యాచరణ రూపొందిచడం జరిగిందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన యస్.టి. ఓను సన్మానించిన రిటైర్డ్ ఎంప్లాయిస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో యస్.టి. ఓ కార్యాలయాల్లో నూతనంగా యస్టిఓగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ ను శుక్రవారం రోజు రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం,బి.భాస్కర్ కలిసి యస్.టి.ఓ సుధాకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికి, పెండింగ్లో ఉన్న రిటైర్డ్ ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించాలని కోరగా, ఎస్ టి ఓ సుధాకర్ సానుకూలంగా స్పందించారని అధ్యక్షుడుబి.గోపాలం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్, సభ్యులు మల్లికార్జున్, సూర్య ప్రకాష్, కిష్టయ్య గౌడ్, సయ్యద్ మౌలానా, సిద్ధి లింగయ్య పాల్గొన్నారు.

## వార్డు నెంబర్ 8 లో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** పట్టణం లోని వార్డు నెంబర్ 8 లో సిసి రోడ్ పనులకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ శ్రీమతి పి నీరజ విట్టల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఎంఇ బస్వరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెజ్జుగం రాఘవేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి , నర్సింహ్మారెడ్డి , యాదన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలనికి చెందిన ఆరుగురి లబ్ధిదారులకు 2,55 , 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... అనారోగ్యంతో బీద బడుగు బలహీన వర్గాల ను ఆదుకొనడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుంటాడన్నారు. ప్రజల ఆరోగ్యాన్నికి కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్. వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పడమటి అంజన్న హుండీ లెక్కింపు



**మక్తల్ మేజర్ న్యూస్:** పట్టణంలో వెలసిన పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వామివారి హుండీని భక్తులు లెక్కించారు. పడమటి అంజన్న జాతర ఉత్సవాల ఉండి లెక్కింపు తర్వాత ఐదు నెలలకు హుండీ లెక్కించగా ఐదు లక్షల ముప్పై ఎనిమిది వేయిల ఎనిమిది వందల నలభై రూపాయల ఆదాయం లభించింది. భక్తులు మొక్కుబడి కానుకలుగా ఉండిలో సమర్పించగా వచ్చిన ఆదాయం . ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వంశపారం పర్య ధర్మకర్త ప్రాణేష్ చారి , ఆలయ కార్యనిర్వహణాధికారి శ్యామ్ సుందర్ చారి, అర్చకులు అరవింద చారి, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 1వ తరగతి నుండి 5వ తరగతి బాల బాలికలకు చర్మ, వినికిడి లోపాలు, ఎత్తు, బరువు, రక్తహీనత ,కంటి, దంత సమస్యల పై వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించి విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులందరు ఆకు కూరలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు సూచించారు. సీజనల్ వ్యాధులు, ఆరోగ్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రధానోపాధ్యాయులు ,వైద్య బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్ కె వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మి, ప్రవీణ ,అన్వేష్ ఉపాధ్యాయులు రాధ రాణి, లక్ష్మీనారాయణ, రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ కు 400 గజాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలి : విశ్రాంత పీఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్** రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘం ఈనెల 26న మక్తల్ పట్టణంలో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అందులో భాగంగానే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి, రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన నిర్మాణం కొరకు 400 గజాలు ప్రభుత్వ పరంగా భూమిని కేటాయించాలని అధ్యక్షుడు విశ్రాంత పిఈటి బి.గోపాలం, ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... వారం రోజుల్లో మీ పెన్షనర్స్ సంఘానికి భవన నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షుడు బి.గోపాలం మాట్లాడుతూ ఎమ్మెల్యే కు రిటైర్డ్ ఎంప్లాయిస్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతినెల రెండవ శనివారము పెన్షనర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉందని, రిటైర్డ్ ఎంప్లాయిస్ మొత్తం మక్తల్ లో 450 మంది ఉన్నామని, ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ప్రజా ప్రతినిధుల సహకారంతో భవన నిర్మాణం చేపడతామని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి .భాస్కర్ ,జిల్లా బాధ్యులు సూర్య ప్రకాష్, సయ్యద్ మౌలానా, మల్లికార్జున్, కిష్టయ్య గౌడ్, సిద్ధి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష , జరిమానా విధింపు : జిల్లా ఎస్పీ

**నారాయణపేట, మేజర్ న్యూస్:** హత్య నేరం రుజువైనందున శుక్రవారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ నేరస్తునికి యవజ్జివ కారాగార శిక్షతో పాటు 21,000 రూపాయల జరిమానా విధించి తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ధన్వాడ మండలం కొండాపూర్ గ్రామనికి చెందిన వెంకటరెడ్డి చిన్న తమ్ముడైన మల్లం గారి లక్ష్మారెడ్డి కొండాపూర్ లోని వ్యవసాయ పొలం దగ్గరలోని పితిరి వాగు దగ్గర మా తమ్ముడు చనిపోయినాడు అని తెలిసి 2023సం ,, లో ఫిబ్రవరి 5 నాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ధన్వాడ ఎస్సై రమేష్ కేసు నమోదు చేయగా అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జి సీటు ఫైల్ చేయడం జరిగింది. నిందితుడు బతికే అనంతయ్య ( 42), లక్ష్మారెడ్డి (39 ) తో రెండు సం.ల క్రితం లక్ష రూపాయలు అప్పుగా తీసుకొనగా అవి మొత్తం ఒక లక్ష నలభై వేల రూ. అయినాయి తిరిగి ఇవ్వమని లక్ష్మారెడ్డి నిందితుని పలుమార్లు అడగగా డబ్బులు ఇస్తానని పొలం దగ్గరికి తీసుకెళ్లి మద్యం సేవించి మత్తులో ఉండగా లక్ష్మారెడ్డిని అనంతయ్య కర్రతో, రాయితో, కొడవలి తో బలంగా కొట్టి చంపినాడు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప 21 మంది సాక్షులను విచారించి వాదనలను వినిపించి ప్రస్తుత ఎస్సై రమేష్, సీఐ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శంకరయ్య కోర్టు డ్యూటీ ఆఫీసర్ అరవింద్ కుమార్, పిసి రామాంజనేయులు, ఆర్ హనుమంతు హెచ్ జి సమాన్స్ సర్వ్ చేసి సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా నిందితునిపై నేరము నిరూపనాయనందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేడు శిక్ష ఖరారు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## మాగనూరు ఇన్చార్జ్ ఎంఈఓ గోపాల్ నాయక్



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలం ఇన్చార్జి విద్యాధికారిగా గోపాల్ నాయక్ శుక్రవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. నూతనముగా ఇన్చార్యంగా బాధ్యతలు చేపట్టిన గోపాల్ నాయక్, మండల ఉపాధ్యాయులు శాలువ పూలమాలతో సన్మానించారు. సిఆర్పి కృష్ణయ్య, ఎల్లా గౌడ్, ఎంఐఎస్నరేష్, సీవో స్వప్న, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, తిమ్మన్న, శేఖర్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ఏఎస్ఐ ఆంజనేయులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని నక్క రామయ్య కాలనీలో పోలీస్ కళాబృందం వారు ప్రజలకు మత్తు పదార్థాలు అయినా డ్రగ్స్, గంజాయి, గుడుంబా మొదలవాటుకి దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూడ నమ్మకాలు, మహిళా పై వేధింపులు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రతా నియమాలు పలు సామాజిక అంశాలపై మాటల ద్వారా పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్, ప్రజలు, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సరళసాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని సరళ సాగర్ ఎడమ కాలువ ద్వారా దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి అరవింద్ రెడ్డి, మండల నాయకులు వడ్డే రాములు, వడ్డే కృష్ణ, జగదీశ్,శరత్ రెడ్డి, రాఘవేంద్ర, వెంకటేష్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గద్వాల పీ. జీ. కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువు తున్న విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఇచ్చారు. ముఖ్య అతిథులుగా రాజీవ్ మార్గ్ ఎస్.బి.ఐ బ్యాంక్ ప్రొబిషనరీ ఆఫీసర్ శ్రీ బల్ ప్రీత్ సింగ్, సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి, సభా ప్రారంభకులుగా బండరపల్లి అరవింద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ విద్యార్థుల ఎదుగుదలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, మహేందర్ , గోపీనాథ్ రాథోడ్, గణేష్, రవిశరీన్ , నవీన్, అభిజ్ఞ, ప్రేమ్ కుమార్, రఫీ, గట్టయ్య, రంగారెడ్డి ,లక్ష్మణాచారి, వేణుగోపాల్, మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పదోన్నతి పొందినఉపాధ్యాయులకు వీడ్కోలు



**ఐజ.మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యాపదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గత కొన్ని ఏళ్లుగా పనిచేసే ఇటీవల ఆయా మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఏడుగురు ఉపాధ్యాయులను (శివ శంకర్ రెడ్డి, ప్రభాకర్, లింగారెడ్డి, సురేష్, బాబు, సాజిదా బేగం, విదుర్ కుమార్ ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు శాలువలు పూలమాలలు వేసి మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యమ్మ, సిద్దయ్య, ఉష, అబ్దుల్ కరీం, మాధురి, తామేశ్వరి, గ్రామ పెద్దలు యుగంధర్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి, కేపీ మద్దిలేటి, పెద్ద నరసింహులు బతుకన్న, కిష్టన్న, మౌలాలి విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.

## సంపూర్ణత అభియాన్ లక్ష్యాన్ని వంద శాంతం పూర్తి చేయాలి - అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నీతి అయోగ్ – అస్పిరెషనల్ బ్లాక్ ప్రోగ్రాం క్రింద ఎంపికైన గట్టు మండలమును సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సంపూర్ణత అభియాన్ కార్యక్రమం"లో భాగంగా వైద్య శాఖలో ఉన్న మూడు సూచికలు ఎ ఎన్ సి రిజిస్ట్రేషన్ , డయాబెటిస్ , హైపర్ టెన్షన్ వంద శాతం స్క్రీనింగ్ ను సెప్టెంబర్ చివరి నాటికీ పూర్తి చేయాలనీ సూపర్ వైజర్లు, ఏం ఎల్ హెచ్ పి, ఎ ఎన్ ఏం, ఆశా వర్కర్ లకు ఆదేశించారు. ఇంచార్జ్ డి ఏం హెచ్ ఓ సిద్ధప్ప మాట్లాడుతూ నీతి అయోగ్ వారు ఇచిన ఇండికేటర్ లను వంద శాతం లక్ష్య సాధన చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి ఏం హెచ్ ఓ. సిద్ధప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు, మాధవి, శ్యామ్ సుందర్, నీతి అయోగ్ కో–ఆర్డినేటర్ అఫ్జల్, గట్టు మండల సూపర్ వైజర్, ఏం ఎల్ హెచ్ పి లు, ఎఎన్ఏంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ ని కలిసిన నీలహళ్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో నూతన ఎస్సైగా అబ్దుల్ సుకూరు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పోలీస్ స్టేషన్లో కలిసిన నీలహళ్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు ఎస్ఐకి శాలువా పూలమాల తో సన్మానం చేసిన బోయ హన్మంతు, ఎంపీటీసీ ఈరన్న, సిద్దిరామప్ప, వీరారెడ్డి, సవరప్ప, జగన్, రఫీ, బాపని నర్సింహులు, దుబ్బన్న అందరూ కలిసికట్టుగా ఒకే సరి వచ్చి నాకు సన్మానం చేసినందుకు నా కృతజ్ఞతలు అలాగే మీ గ్రామంలో కలిసి కట్టుగా ఉండి గ్రామ సమస్య లను పరిష్కరించుకోవాలని ఎస్సై అబ్దుల్ సుకురు కు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## ముఖ్యమంత్రి చిత్రపటం ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండాలి

### - అవుట రాజశేఖర్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం కొల్లాపూర్



**మేజర్ న్యూస్, కొల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం, సంస్కృతిక,పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు యొక్క చిత్రపటాలను కొల్లాపూర్ మండల ఇంచార్జి తహశీల్దార్ పీ.విషువర్ధన్ రావుకు జర్నలిస్టు అవుట రాజశేఖర్ తీన్మార్ మల్లన్న టీం కొల్లాపూర్ తరుపున శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల యొక్క చిత్రపటాలను ఉంచాలని, అందుకే కార్యాలయానికి వితరణ చేసినట్లు అవుట రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోవింద్ రెడ్డి, తీన్మార్ మన టీం సభ్యులు రిపోర్టర్ కిరణ్, రాఘవేంద్ర నాయుడు పాల్గొన్నారు.

## వసతి గృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ బాదా వత్ సంతోష్





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వసతి గృహాల విద్యార్థుల ఆహారం, ఆరోగ్యం, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కల్వకుర్తి పట్టణంలోని వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ సీతారామారావు తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో కలిసి హాస్టల్ తరగతి గదులను పరిసరాలను వంటగదిని కలెక్టర్ పరిశీలించి, వార్డెన్ సిబ్బంది వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ రాత్రి సమయంలో హాస్టల్లో బస చేస్తాడా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించారు, కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లో ఉన్న సరుకులను పరిశీలించారు, వసతి గృహంలో విద్యార్థుల గదులను పరిశీలించారు. 8, 9,10 వ తరగతుల విద్యార్థులు ఏ పాఠశాలలో చదువుతున్నారు, ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో గదులను పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్వకుర్తి బాలుర వసతి గృహాన్ని సందర్శించడం జరిగిందని విద్యార్థులతో కలిసి భోజనం చేశామని భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు తన దృష్టికి తెచ్చిన మరుగుదొడ్లు, మరియు కాంపౌండ్ వాల్ తదితర అంశాలను ఈఈ పి ఆర్ ద్వారా పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు, జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు, విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు, కలెక్టర్ వెంట కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సురక్ష పోలీస్ కళాబృందం మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఏ హెచ్ టి యు హెచ్ టి యు సంయుక్త సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల బాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పోలీస్ కళాబృందం సభ్యులు పాటలు మాటలతో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఎస్ ఓ కవిత పోలీస్ సిబ్బంది కళాబృందం సభ్యులు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ బాల్ నరసింహకు వినతి పత్రము అందజేశారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి చట్టాలు ఉన్న అమలు కావడం లేదని,కార్మిక శాఖ అధికారులు స్పందించి న్యాయబద్యమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎ ఐ టి యు సి జిల్లా కార్యదర్శులు వై శ్రీనివాసులు,తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు టి నరసింహ ఎఐటియుసి జిల్లా కోశాధికారి కే నరసింహులు భవన నిర్మాణ జిల్లా నాయకులు వై తిరుపతయ్య, సోమ్లా నాయక్,చిన్న నరసింహ, లక్ష్మణ్నాయకు కేశవులు లక్ష్మయ్య రాజు, ఆంజనేయులు,పెద్ద నరసింహ బాలరాజు శ్రీహరి పాల్గొన్నారు.

## డ్రై డే ను సమర్ధవంతంగా నిర్వహించాలని :డిఎల్పిఓ రగునాథ్ రెడ్డి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎలాంటి సీజనల్ వ్యాధులు తలెత్తకుండా ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న డ్రై డే ను సమర్ధవంతంగా నిర్వహించాలని డిఎల్పిఓ రగునాథ్ రెడ్డి సూచించారు. శుక్రవారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని పలు గ్రామలో ఫ్రైడే ను పురస్కరించుకొని చేపడుతున్న పనులను పరిశీలించారు. మండలంలోనీ అన్ని నర్సరీలను బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయిన వెంటనే విత్తనాలను నాటి, మొక్కలు వచ్చు విధంగా చర్యలు చేపట్టాలని, పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. అన్ని డంపింగ్ షెడ్లలో విధిగా సెగ్రిరిగేషన్ జరగాలని అన్ని స్మశాన వాటికలను వాడుకలోనికి తేవాలని అందుకు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపీడిఓ రమణారావు, ఎంపిఓ రామస్వామి, వివిధ గ్రామాల ఆశ వర్కర్లు , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ.3003 కోట్ల కేటాయించడం అభినందనీయం

### - జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షులు ఎండి. ఫయాజ్



**పాలమూరు మేజర్న్యూస్:** మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 3003 కోట్లు కేటాయించడం అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఫయాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మైనార్టీలకు అధికంగా నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్అలీ, మైనార్టీసెల్ రాష్ట్ర కన్వీనర్ పీర్ మహ్మద్ సాధిక్ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఇన్స్పైర్ ఓరియంటేషన్ నిర్వహణ

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్** : 2024 –2025 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ మానాక్ కార్యక్రమంలో పాఠశాలల నుంచి ఆన్లైన్ నామినేషన్స్ పంపుట కొరకు ఓరియంటేషన్ కం వర్క్ షాప్ స్థానిక ఐడిఓసి మీటింగ్ హాల్లో జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు శుక్రవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి నాణ్యమైన ఐదు ప్రాజెక్ట్ ఐడియాలను ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా సకాలంలో అప్లోడ్ చేసి మన జిల్లాకు పేరు తీసుకురావాలని గతంలో మనజిల్లా విద్యార్థులు జాతీయస్థాయిలో పాల్గొనడం సంతోషకర మని ప్రసంగించినారు. జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఇఓ రవీందర్ మాట్లాడుతూ మన విద్యాశాఖను ఉన్నత స్థానంలో నిలుపుటకు హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులని మోటివేట్ చేస్తూ సమాజంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలని శాస్త్ర సాంకేతికతను జోడించేలా అద్భుతమైన ఆలోచనలని నిర్ణయించి ఇన్స్పైర్ నామినేషన్లో ప్రతి పాఠశాల నుంచి తప్పనిసరిగా 5 ప్రాజెక్ట్స్ నిర్ణీత గడువు కొరకు ఎదురు చూడకుండా వెంటనే అప్లోడ్ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ పర్సన్స్గా సదయ్య, నరేంద్రబాబు జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పచ్చటి మొక్కలతోనే బావి తరాలకు భవిష్యత్తు : జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్



**గద్వాల మేజర్ న్యూస్:** వాతా వరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని, తద్వారనే బావితారలకు మంచి భవిష్యత్ అందించగలమని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, పిలుపుని చ్చారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పి పోలీస్ అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయాల ఆవరణ లో మొత్తం 605 మొక్కలు నాటినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్ , డీ.ఎస్పీ సత్యనారాయణ , కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటేష్, హారీఫ్, సూపరింటెండ్ నాయిాం, టౌన్ ఎస్సై శ్రీనివాస్, రూరల్ ఎస్సై పర్వతాలు, ఎస్సై లు రజిత , జి.రజిత, ఆర్. ఎస్సై లు విజయ్ భాస్కర్, చంద్ర కాంత్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి చెట్లే ప్రగతికి మెట్లు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఓబులోని పల్లి గ్రామంలో వన మహోత్సవములో భాగంగా గ్రామ పంచాయతీ సెక్రటరీ వసంత్ ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటి ముందర ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని, చెట్లే ప్రగతికి మెట్లు అన్నారు. భావితరాలకు పునాది మెట్లు పచ్చని మొక్కలతో భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలరని అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కన్వీనర్ సురేష్, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా పెద్ద వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు: అఖిల పక్ష కమిటీ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో గత సంవత్సర కాలం గడిచిన పెద్దవాగు బ్రిడ్జి పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు , ముఖ్యంగా గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు సరైన రోడ్డు మార్గం లేక వాహనదారులకు, భారీ వాహనాలకు రవాణా సౌకర్యం లేక అక్కడేబురదలో ఆగిపోతున్నాయి. దీనిపై ప్రజలు పెద్ద ఎత్తున ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారు, ఈ విషయమై శుక్రవారం పెద్దవాగు రహదారి బ్రిడ్జి పై అఖిలపక్ష కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు, ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం, ఉన్నంత అధికారులు ఈ పెద్ద వాగు రహదారి బ్రిడ్జి నిర్మాణ పనుల పట్ల ఎందుకు నిర్లక్ష్య వైఖరి పాటిస్తున్నారని, ప్రశ్నించారు బ్రిడ్జి పనులను త్వరలో పూర్తి చేయకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ప్రజలను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ,

## ఫ్రై డే డ్రై డేపై ప్రజలకు అవగాహన కల్పించిన మునిసిపల్ కమిషనర్ పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న



**ఐజ మేజర్ న్యూస్ :** 16 వ వార్డులో నేడు ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్ పర్సన్ చిన్న దేవన్న సమక్షంలో మున్సిపల్ కమిషనర్ సత్యబాబు గారులి నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలలో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ ఇలా నిల్వ ఉన్న నీటి నుండి డెంగ్యూ కారక దోమలు పుట్టుకువస్తాయని ఆయన ప్రజలకు వివరించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పూల కుండిలు,పాత టైర్లు, తదితర వాటిలో ఎప్పటికప్పుడు నీటిని తొలగించి ఆరబెట్టలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న,జూనియర్ అసిస్టెంట్ విజయ్,వార్డు ఆఫీసర్లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పి వైస్ ఛైర్‌పర్సన్ కుటుంబం సభ్యులను పరామర్శ

### - మాజీ జెడ్పి ఛైర్‌పర్సన్ సరిత, మున్సిపల్ ఛైర్మన్ బీఎస్ కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జెడ్పి వైస్ ఛైర్ పర్సన్ సరోజమ్మ రమేష్ నాయుడు అత్త బోయ బీసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ పరామర్శించారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూధన్ బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,రవీందర్ రెడ్డి, కొటేష్, రంజిత్, కుమ్మరి రాము, కృష్ణ, అనంతపురం రాముడు,రాజా రెడ్డి, తిమ్మయ్య, లక్ష్మణ, గ్రామస్తులు రామోహన్, సర్పంచ్ నిలేశ్వర్ రెడ్డి,మాజి ఎంపీటీసీ రాధాకృష్ణ రెడ్డి, జే.రాంరెడ్డి, లోకనాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి. గుర్రం గడ్డ బాలకృష్ణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న మాజీ వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి సురేష్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠ శాలలో ఉపాధ్యాయులు బదిలీ అయిన సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమమునకు మాజీ వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మండల విద్యాధికారి సురేష్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు సంధ్యారాణి, ఫిలిప్, సుజాత, శరణప్ప, ప్రస్తుత పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్ కుమార్, కృష్ణ, శేఖర్ మరియు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, గ్రామ మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, యువకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ : సిపిఎం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు స్థానిక వైఎస్ఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు. చేయాలని డిమాండ్ చేశారు ఆహార భద్రత కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వం అందించే అన్ని రకాల సంక్షేమ పథకాలకు ప్రజలు దూరం అవుతున్నారని అన్నారు దివ్యాంగులు వృద్ధులు దరఖాస్తు చేసుకున్న పింఛన్లు మంజూరు చేయలేదని అన్ని అర్హతలను ఉన్నప్పటికీ పింఛన్లు పంపిణీ చేయకపోవడం సరి కాదన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే మంచినీటిని ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్షలు చేసి గ్రామాలలో ఉన్న మంచినీటి ట్యాంకులను పరిశుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దేవదాసు మండల కమిటీ సభ్యులు మేకల నరసింహులు తిమ్మప్ప గోవిందు ప్రవీణ్ ఆంజనేయులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో పాల్గొన్న వైస్ ఎంపిపి సుదర్శన్

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామం లో పంచాయతీ కార్య దర్శి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన గ్రామసభ కార్యక్రమానికి ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భగా సుదర్శన్ రెడ్డి, సురేష్. మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, అంగనవాడి టీచర్స్, ఆశ వర్కర్లు, గ్రామ మాజీ సర్పంచ్ లు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు బిజెపి తీవ్ర అన్యాయం బిసిపిఎం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి

**చారకొండ మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు బిజెపి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అవలు చేయలేకపోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిపిఎం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి అన్నారు. కార్యక్రమంలో ఎల్క శ్రీను, శ్రీనివాసులు గౌడ్ ,లక్ష్మయ్య, బాలస్వామి, శేఖర్, రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులందరికీ ,స్మిత సబర్వాల్ వెంటనే క్షమాపణ చెప్పాలి

### - బిఎస్‌పి పెంట్లవెల్లి మండల అధ్యక్షులు బి, లక్ష్మయ్య



**మేజర్ న్యూస్ , పెంట్లవెల్లి :** స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు బి ,లక్ష్మయ్య, స్మిత సబర్వాల్, వికలాంగులపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యల విషయంపై మాట్లాడుతూ, స్మిత సబర్వాల్, వికలాంగులను కించపరిచినట్లు ఆమె మాట్లాడిన మాటలపై ఆమెపై ఆయన మండిపడ్డారు. ప్రతిభ ఎవరు సొంతం కాదని, అంగవైకల్యాలు , శక్తి సామర్థ్యాలు, మేధాశక్తిపై ప్రభావం చూపబోవు అని ఆయన స్పష్టం చేశారు. ఐఏఎస్‌గా ఉన్న స్మిత సబర్వాల్, వికలాంగులపై ఇలాంటి వాక్యాలు మాట్లాడడం తగదని ఆమె స్థాయి దిగజారే అహంకారం మాటలను వెంటనే మానుకొని తక్షణమే భారతదేశం వికలాంగుల అందరికీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వికలాంగులు వారి కున్న ప్రతిభ ఆధారంగా అన్ని రంగాల్లో ఉన్నారని, వాళ్లను సమాజం మొత్తం గౌరవించుకోవాలని, ఎవరు వాళ్లపై చిన్నచూపు చూడవద్దని ఆయన సమాజ ప్రజలను, వివిధ శాఖల్లో ఉన్న అధికారులను కోరారు.

## జిల్లా జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి జిల్లా కార్యదర్శి డి ఇందిరా శుక్రవారం జిల్లా జైలును సందర్శించారు. ఖైదీలకు అందిస్తున్న వసతులు, భోజన, నీటి వసతి సౌకర్యాలను పరిశీలించారు. జైలు పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖైదీల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఖైదులకు వారి కేసులలో అడ్వకేట్ ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేకపోతే లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ను నియమించుకునే అవకాశం ఉందన్నారు.

## రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలి.

### - ప్రభుత్వ పాఠశాల ముందు తల్లిదండ్రులు నిరసన



**లింగాల,మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ మండల పరిధిలోని కోమిటికుంట ప్రాథమికోన్నత పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి గ్రామస్తులు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లినట్టు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఏకైక ఉపాధ్యాయుడు కూడా మెడికల్ లీవ్ పెట్టడం వల్ల పాఠశాల మూతపడి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రమాదం నెలకొందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలకు రెగ్యులర్ ఉపాధ్యాయుల నియమించాలని కోరారు. ఎంఈఓ చంద్రుడు స్పందిస్తూ ఇద్దరూ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై నియమించినట్లు తెలిపారు.

## మండల కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో నంది ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటు వంటి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో మండల ఇన్చార్ మల్లయ్య జిల్లా అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి మండల అధ్యక్షులు బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటేనని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అధికార పార్టీ విఫలం అయ్యారని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మనవైపే ఎక్కువ మొగ్గు చూపుతున్నారాని రాబోయే ప్రాంతీయ ఎన్నికలో బీజేపీ పార్టీని భారీగా విజయంసాధించే విధంగా కార్యకర్తలు అందరూ కష్టపడి ఇష్టంతో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్, వేణు, వెంకటేష్, చెన్నయ్య, మల్లేష్, భాసిరెడ్డి, నరేష్, రవి ప్రకాష్ మండల నాయకులు వివిధ గ్రామల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లలో లబ్ధిదారుల సర్వే నిర్వహించిన రెవెన్యూ మున్సిపల్ అధికారులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో నిర్మించి లాటరీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి 150 మందికి పట్టాలు అందించి డబుల్ బెడ్ రూమ్ ఇంటి నంబర్లను డబుల్ బెడ్ రూమ్ పిల్లను లబ్ధిదారుల కు కేటాయించారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యంతో ఆర్డీవో ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ఆర్ఐ మరియు మున్సిపల్ అధికారులు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లలో సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల ఆధార్ కార్డు, పట్టా కాగితాలను పరిశీలించారు. ఈ సర్వే ఇంకా సర్వే కొనసాగుతుందని లబ్ధిదారులు లాటరీ ద్వారా ఎంపికైన వారు ఉన్నారా? ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్నారా? అని సర్వే నిర్వహించామని, తాళాలు ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు డోర్ లాక్ అని ఎంట్రీ చేసుకోవడం జరిగిందన్నారు.

## ముఖ్యమంత్రి సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 28న కల్వకుర్తి పట్టణానికి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సభా ప్రాంగణాన్ని పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అంతకుముందు కుర్ర గేటు వద్ద ఏర్పాటుచేసిన మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి విగ్రహం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు, వారివెంట జిల్లాఅదనపు కలెక్టర్ సీతారామా రావు, ఆర్డీవో శ్రీను నాయక్, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటల వల్ల అధిక లాభాలు : కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మరికల్ మేజర్ న్యూస్:** ఆయిల్ ఫామ్ తోటల నుంచి రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం మరికల్ మండలం కన్మనూరు గ్రామంలో రైతులు గౌని మోహన్ రెడ్డి, గౌని వినతమ్మ సాగుచేసిన ఆయిల్ ఫామ్ తోటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మరో రైతు స్వర్ణ సుధాకర్ రెడ్డి వ్యవసాయ పొలంలో గత నాలుగేళ్ల నుండి సాగుచేసిన ఆయిల్ ఫామ్ తోటల జిల్లా కలెక్టర్ పరిశీలించి ఆయిల్ పామ్ పంట సబ్సిడీ ప్రభుత్వ నుండి వచ్చే సబ్సిడీ, పంట దిగుబడి, మార్కెటింగ్ తదితర వాటిపై చర్చించారు. అనంతరం కమ్మనూరులోని 45 ఎకరాల స్థలంలో ఉన్న ఆయిల్ ఫామ్ నర్సరీని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, వాటి వయస్సు రైతులకు పంపిణీ చేసే విధానం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి,ఆయిల్ఫెడ్ జిల్లా మేనేజర్, హార్టికల్చర్ ఆఫీసర్స్,ఆయిల్ఫెడ్ స్టాఫ్, మైక్రో ఇరిగేషన్ డి. సి. ఊస్,తదితరులు పాల్గొన్నారు.

## డిజిపితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ, పోలీసు అధికారు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ శుక్రవారం మధ్యాహ్నం పోలీసు కమిషనర్లకు, జిల్లాల ఎస్పీలకు డయల్ 100 కాల్స్ యొక్క పనితీరుకు సంబంధించిన సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... డయల్ 100 కాల్స్ వచ్చేటప్పుడు ఏర్పడే సమస్యలు ఎస్పీలను అడిగి తెలుసుకున్నారు మరియు తక్షణ స్పందన, కాల్స్ వేగవంతంగా స్పందించి బాధితులకు సహాయం అందించాలని, ఎస్హెచ్ఓలు డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు వాటిని మానిటర్ చేయాలని, జిల్లా పరిధిలో బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బందికి విధిగా వర్క్ షాప్స్ నిర్వహించాలని డీజీపీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, సర్కిల్ ఆఫీసులలో సిఐలు, ఎస్ఐలు, డయల్ 100 సిబంది పాల్గొన్నారు. ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, కృష్ణదేవ్, రాజు, సునిత, నవీన్, ఐటీ కోర్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి రుణాలు అందించాలి - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా లక్ష్యం మేరకు రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా / మండల మహిళ సమాఖ్య సభ్యులు, సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి పథకం క్రింద జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడానికి 6675 యూనిట్లకు రూ. 54.04 కోట్ల రుణాలు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ యూనిట్స్, మీ-సేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్, పౌల్ట్రీ, ఫిష్ యూనిట్స్, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ రంగంలో కస్టమర్ హైర్ సెంటర్ ద్వారా ట్రాక్టర్లతో పాటు ఇతర వ్యవసాయ ఉపకరణాలు రైతులకు అద్దెకు అందించే విధంగా యూనిట్ లను గ్రౌండ్ చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికను సంబంధిత శాఖల అధికారులు పారదర్శకంగా నిర్వహించి పూర్తి చేయాలని సూచించారు. ఎంపికైన లబ్ధిదారుల జాబితాను వెంటనే బ్యాంకర్లకు పంపి, బ్యాంకుల ద్వారా రుణాలు వెంటనే మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇట్టి లక్ష్యాలను సాధించేందుకు ఏపీఎంలు, డీపీఎంలు పూర్తి బాధ్యతతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మరియు డి ఆర్ డి ఓ నర్సింగ రావు, ఎల్ డి ఎం అయ్యపు రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ నరసింహులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు విలాస్ రావు, రామ్మూర్తి, ఏపీఎం లు, డిపిఎం లు, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబార్లకు అత్యధిక నిధులు కేటాయించారని ఆయన గుర్తు చేశారు, దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని కేటాయింపులు వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 72 వేల కోట్లు కేటాయించడం , రైతులను రుణ విముక్తులను చేసిన రేవంత్ రెడ్డి కి మనమంతా రుణపడి ఉన్నామని, సంక్షేమానికి 47 వేల కోట్లు కేటాయించడం శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం మైనార్టీలకు వెనుకబడిన తరగతులకు అత్యధిక నిధులను కేటాయించి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఎప్పుడైనా మీ సమస్యలను మా దృష్టికి, క్యాంపు కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల దృష్టికి తీసుకురావాలని, ఎప్పుడైనా క్యాంపు కార్యాలయానికి రావచ్చు అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుందర్ రాజ్, నయాబ్ తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సిజె బెనహర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, గోవింద్ , ధర్మాపూర్ నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాజు గౌడ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి సీయం రేవంత్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి ఉంచారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... మొత్తం ఏడు మండలాలకుగానూ 147 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద దాదాపు 38 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. మక్తల్, మాగనూరు, క్రిష్ణ మండలాలకు చెందిన చెక్కులను మక్తల్ లో, ఉట్కూర్ లో ఆ మండలానికి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆస్పత్రిలలో అత్యాధునిక వైద్యం పూర్తి ఉచితంగా యల్ వోసీ రూపంలో పొందవచ్చని తెలిపారు. సీయం రిలీఫ్ ఫండ్,యల్ వోసీ లకు సంబంధించిన వాటికోసం ప్రత్యేకంగా అధికారి తిమ్మప్పను నియమించామని, నియోజకవర్గ ప్రజలు నేరుగా ఆ అధికారిని సంప్రదించాలని సూచించారు. త్వరలోనే మక్తల్ లో 150 పడకల ఆసుపత్రి పనులు ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు గడ్డంపల్లి హనుమంతు, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, కోళ్ళ వెంకటేష్, ఆనంద్ గౌడ్, బోయ రవికుమార్, శివరాం రెడ్డి, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, కున్ని నాగేందర్, కట్టా వెంకటేష్, నాగరాజ్, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట్రాములు, ఓబ్లేశ్, అనుగొండ రమేష్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఆటపాటలతో విద్యను అందించాలి ఎంపీడీవో





**కృష్ణ మేజర్ న్యూస్ :** పిల్లలకు ఆటపాటలతో విద్యను అందించాలని ఎంపీడీవో జానయ్య అంగన్వాడి టీచర్లకు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కున్సి లో అంగన్వాడీ సెంటర్ల ను ఎంపీడీవో తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం , విద్యా బోధన చేయాలని సూచించారు. బాలింతలు, గర్భిణీలకు , విద్యార్థులకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. పలు రిజిస్టర్లను పరిశీలించారు. జడ్పీ, ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసే భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో పరిశీలించి ఇతర భవనాలకు మర్చబడిన్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భగత్ సింగ్, స్పెషల్ ఆఫీసర్ సుధీర్, సుదర్శన్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456